శ్రీ అహమ్మద్ హుసేన్:— అధ్యక్షా, ఈ మునిసిపలిటీస్ బిల్లు తెచ్చే సందర్భంలో హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషను విషయం కూడా ఆలోచించవలయునని కోరుతున్నాను. హైదరాబాదు, సికింద్రాబాదు కార్పొరేషన్స్ ఒకటిగా కలిసినప్పటికి ఈ రెండు ప్రాంతాలలో ఒకే పద్ధతి లేకుండా ఉంది. సికింద్రాబాదులో రెండు వేల జనాభాకు ఒక కాన్‌స్టిట్యుయన్సీ ఉంది. హైదరాబాదులో ఎనిమిది తొమ్మిది వేలకు ఒకటి ఉన్నది. అమౌంట్ డిస్ట్రిబ్యూషన్‌లో కూడా తొమ్మిదివేలు జనాభా ఉన్నచో, 10, 20 వేలు ఎలాట్ చేస్తున్నారు. రెండువేల ఓటర్సు ఉన్న 10, 20 వేలు చేస్తున్నారు. లోకనాథంగారు ఇక్కడ ఉన్నారు. వారికి ఆ యిబ్బందులు తెలుసు. తర్వాత కార్పొరేషన్‌లో కూడా డబుల్ మెంబర్ కాన్‌స్టిట్యుయన్సీ తీసేసి జనరల్‌గా ఉంచి ఆ విధంగా ఎలక్షన్స్ జరిపించాలని అందుకు నిజంగా మార్పులు ఈ బిల్లులో తేవాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. చెంచురామనాయుడు:— అధ్యక్షా, యెక్కువగా ఈ మునిసిపల్ వార్డ్సు ఫిక్స్ చేసేటప్పుడు, జనాభా, కంటిగ్యూయిటి దృష్టిలో పెట్టుకొని చేస్తూ ఉంటారు. ఇప్పుడు చేస్తున్నది ఏదీ లేదు. మొన్ననే 84 మునిసిపాలిటిస్‌కి ఎలక్షన్స్ జరిగినవి. ఈ బిల్లు ద్వారా యిప్పుడు ఈ పవర్ తీసుకుంటున్నాము, ఇక ముందు అవసరమైనప్పుడు ఉపయోగిస్తుంది. వీలైనంతవరకు [illegible]

యాలన్నీ చూచి న్యాయంగా చేయటాని ప్రయత్నం చేస్తామని మనవిచేస్తూ దీనిని రీజినల్ కమిటీకి పంపేందుకు అనుమతించవలసినదిగా కోరుతున్నాను హైదరాబాదు కార్పొరేషను గురించి ఒక కమిటి వేశాము, వారి రిపోర్టు వచ్చిన పరిశీలించి న్యాయం చేయటానికి ప్రయత్నం చెస్తాము.

Mr. Deputy Speaker :— The question is :

"That the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 1967 be read a first time"

The motion adopted.

Sri N. Chenchrama Naidu :— Sir, I beg to move :

"That the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 1967 be referred to the Regional Committee for consideration and report to the Assembly."

Mr. Deputy Speaker :— Motion moved.

Sri Vavilla Gopalakrishnayya :— After the first reading my amendment for eliciting public opinion must be moved.

Mr. Deputy Speaker :— Unless the Minister moves that it be referred to the Regional Committee, there cannot be any amendment. According to Rule 128-B, "the member-in-charge may make one of the following motions in regard to his Bill, namely:—

(a) that it be referred to the Regional Committee, or

(b) that it be circulated for purposes of elicing opinion thereon by a date specified in the motion:

Provided that no such motion as aforesaid shall be made by any member other than the member-in-charge except by way of amendment to the motion made by the member-in-charge."

Sri Vavilala Gopalakrishnayya :— Sir. I beg to move:

"That the Bill be circulared for eliciting public opinion."

Mr. Deputy Speaker :— Amendment moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఈ బిల్లు ఒక తెలంగాణాకే కాకుండా ఆంధ్ర ఏరియాకు కూడా ఉంది. పది సంవత్సరాల జనాభా ప్రకారంగా మార్పు వస్తున్నప్పుడు ఆ మార్పును బట్టి చేయుటమా? లేక, కాంపాక్ట్. కంటిగ్యుటీ, ఈక్వల్ డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ పాపులేషన్ ఆర్ వోటర్స్ బట్టి చేయుటమా?— దీనిని గురించి పబ్లిక్ ఏమి చెబుతుందో తెలుసుకోవాలి కాబట్టి దీనిని పబ్లిక్ ఒపీనియన్‌కు పంపించాలి. దాని తర్వాత రీజినల్ కమిటీకి పంపవచ్చును.

శ్రీ ఎన్. చెంచురామానాయుడు :— కాంపాక్ట్, కంటిగ్యుటీ, ఈక్వల్ డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ పాపులేషన్ ఆర్ ఓటర్స్—యీ బేసిస్ పెట్టుకొని న్యాయంగా చేస్తామని చెబుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—పాపులేషన్ బట్టి ప్రపోర్షనేట్‌గా ఉండాలి.

శ్రీ ఎన్. చెంచురామానాయుడు :—ప్రపోర్షనేట్ బట్టి కంటిన్యుటీ, ఇవన్నీ ఆలోచనలో పెట్టుకొని వీలైనంతవరకు న్యాయంగా చేస్తాము.

Mr. Deputy Speaker :—The question is :

"That the Bill be circulated for eliciting public opinion."

The amendment was negatived.

Mr. Deputy Speaker :—The question is :

"The the Bill be referred to the Regional Committee for consideration and report to the Assemly."

The motion was adopted.

## THE ANDHRA PRADESH GENERAL SALES TAX (AMENDMENT) BILL, 1968.

Mr. Deputy Speaker :—Sri Vavilala Gopalakrishnayya will continue his speech.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, ఈ టాక్సేషన్ పద్ధతులు మనం ఆలోచిస్తే ఇది చాలా పెద్ద మొత్తంగా పెరిగిపోయింది. 51 లో 227 లక్షలు ఉంటే, ఇపుడు 91 కోట్ల వరకు యీ సేల్సుటాక్సు పెరుగుతున్నది. ఇప్పుడు సేల్సుటాక్సు 407 కోట్లకు పెరిగిపోయింది. 51-52 నుండి 66-67 కు 58 కోట్ల నుండి 407 కోట్లకు పెరిగిపోయింది. మన రాష్ట్రం కూడ బాగా పెరగాలని అభిప్రాయపడుతున్నది. మొట్టమొదట మహారాష్ట్ర స్టేటు అందరికన్నా చాలా ఎడ్వాన్సులో ఉంది, వారు ఓవర్ హోల్ టాక్సేషన్ మీద 67 పర్సెంట్ ఒక సేల్సుటాక్సువల్ల సంపాదిస్తున్నారు మనకు అక్కడ ఉన్నటువంటి రిసోర్సెస్ లేవు. బొంబాయిలాంటి సిటీ మనకు ఉంటే మనకు అంత ఆదాయం రావచ్చును. కేరళలో విదేశములకు కమోడిటీస్ ఎక్స్‌పోర్ట్ జరిగే వ్యవహారం లాంటిది మనకూ ఉంటే మనకు బాగా ఆదాయంవచ్చేది, అది మనకు లేదు. కేరళలో 48 పర్సెంట్ సేల్సుటాక్సు నుండి ఆదాయం సంపాదిస్తున్నారు. మద్రాసులో 47 పర్సెంట్, పెద్ద సిటీ కలిగిన వెస్ట్ బెంగాల్‌లో 48 పర్సెంట్ ఉన్నది. మనం 28 పర్సెంట్ వరకు వెళ్లటానికి చాలా ప్రయత్నం చేస్తున్నాము. ఇప్పుడు మనము 32 పర్సెంట్‌లో ఉన్నాము ఇంకా యీ టాక్సు వన్ థర్డ్ పెంచుతున్నాము. ఈ విధంగా పెంచటం సరైనపద్ధతి కాదు. బెల్లంమీద వేస్తాము అన్నారు. బెల్లంమీద వేసే విషయంలో క్లారిటీలేదు. పండించిన రైతుమీద వేస్తున్నారా? లేక అమ్మకం చేస్తున్న మధ్య దళారుల మీద వేస్తున్నారా? ఈ బిల్లులో ఉన్న మాటలనుబట్టి చూస్తే రైతుమీద పడుతుందనే అనుమానం కలుగుతున్నది. అమ్మకంచేసినది ఒకరు. పేరు ఒకరిమీద జరుగుతుంది. వ్యాపారం ఇంకొకరి పేరుమీద జరుగుతుంది. మొన్న మన చీఫ్ మినిస్టర్‌గారు కూడ ఇది ఆలోచించాలి అన్నారు. ఇందులో ఒకటిమాత్రం సంతోషించతగినది. ఇందులో ఒకచోట యీ పేరుతోటి ఎవరు ఎక్కువ మొత్తం వసూలు చేయకూడదు అని

చెప్పారు. అదిమాత్రం చాలా బాగా ఉన్నది. అనేకచోట్ల అనేక ధర్మాల పేర పన్ను చెల్లిస్తున్నారు. రశీదులు వ్రాసిఇచ్చి వసూలు చేస్తున్నారు. అది ఎకౌంట్‌లోకి రాకపోతే వారి దగ్గరనుండి వసూలు చేయటం నేరం అవుతుంది. దానిని పట్టుకోవటంలేదు. 11వ క్లాజులో 30 అని అమెండ్‌మెంట్ చేస్తూ — "No person shall collect any sum by way of tax in respect of sale or purchase of any goods, on which tax is not payable under this Act." అని అన్నారు. 'Is not payable' అంటే అసలు ఆ కమోడిటీస్ మీద ఆ టాక్స్ వేయకపోవటమా? లేకపోతే అసలు యీ టాక్స్ వసూలు చేసినవాడు గవర్నమెంట్‌కు కట్టకుండా ఉంటే టాక్స్ కాకుండా నే పోతుందా? అందువల్ల యీ రెండింటిలో—దేనికి ప్రొటక్షన్ ఇస్తున్నారో మాకు తెలియటంలేదు. అసలు అతడు వసూలుచేసింది గవర్నమెంట్‌కు వచ్చినపుడే వసూలు చేయాలి. లేకపోతే అది టాక్స్ కాదు. టాక్స్ వసూలు చేయకూడదు. వాటిమీద ఒక క్లారిటీ రాలేదు. లోకనాధన్ రిపోర్టులో యీ ఎగ్జంప్షన్స్‌గురించి మాట్లాడినపుడు ఆయన ఒకమాట చెప్పారు.

"I recommend the adoption of the following general broad principles: (1) sales by cottage industry units should be exempted only when they are sponsored by All-India Khadi and Village Industries Board or an institution organized at the State level; (2) there should be no discrimination in taxing the same commodity; and (3) no Individual exemptions should be granted." ఇది చాలా ప్రధానమైన సిద్ధాంతంగా చెప్పారు. మీరు ఇచ్చినట్లయితే మొత్తంగా అందరికి ఇవ్వండిగాని ఒక ఇన్‌స్టిట్యూషన్‌కు ఇచ్చి ఒక ఇన్‌స్టిట్యూషన్‌కు ఇవ్వకపోవటం న్యాయంకాదు, ఒక కాటేజ్ ఇండస్ట్రీకి మినహాయిస్తే, మిగతా వాటికి కూడ మినహాయించాలి. అయితే ఆ కాటేజ్ ఇండస్ట్రీ మిస్‌మేనేజ్ అవుతుంటే అది వేరే చూసుకోవాలిగాని ఒక ప్రిన్సిపుల్‌ను ఒప్పుకొన్నప్పుడు ఆ ప్రిన్సిపుల్ ప్రకారం వారి మీద టాక్స్ వేయకుండా ఉండటం అన్నది. ప్రధానమైన విషయము. టెంబూస్, బ్రిక్స్‌మీద వేస్తున్నారు. ఇదివరకు బ్రిక్స్‌మీద లేదు. తర్వాత వచ్చిన వాటిలో బ్రిక్స్‌మీద వేయటం ప్రారంభించారు. టెంబూస్ చిన్నికాటేజ్ ఇండస్ట్రీ. దానిమీద మనం పన్ను వేస్తే చాలా భారం అవుతుంది. చిన్నివారు నిలవటానికి వీల్లేని పరిస్థితి వస్తుంది. లెక్క చెప్పేటప్పుడు సర్వాధికారాలు కమీషనర్ ఇవ్వటం అన్నది చాలా ప్రమాదస్థితికి తీసుకువస్తుంది. వారు డిస్క్రిమినేటెడ్‌గా, హైహేండెడ్‌గా కూడ చేయవచ్చును. ఆయనకు సర్వాధికారాలు ఇవ్వటం న్యాయంకాదు. ఆయన ఒకసారి అసెస్‌మెంట్ ఇస్తే, ఆ అసెస్‌మెంట్ చెల్లించిన తర్వాత పైకి పోవాలిగాని ఇంకొకటిలేదు. ఇపుడు ఉన్నటువంటి టాక్స్ రేట్స్ చాలా ఎక్కువ అవుతుంది కనుక ఇది భరించరాని పరిస్థితికి వస్తుంది అనుకొంటున్నాను. బెల్లం విషయం పునరాలోచనచేసి తగువిధంగా బెల్లం పండించే రైతులపై ఆ భారం పడకుండా చేయాలి. నడుమ కమీషన్ ఏజంట్స్‌కు ఇదివరకు యీ ఎవేజన్‌లో యీ యాక్టును ఉపయోగించిన దానికి హైకోర్టు రూలింగ్ ఇచ్చింది. ఇపుడు వారి దగ్గరనుండి వసూలు చేయటానికి ఎనేబ్లింగ్ యాక్టు

చేస్తున్నాము అంటే కొంతవరకు అభ్యంతరంలేదు. ఈ పేరు చెప్పుకొని ఎప్పటి నుంచో వసూలు చేస్తామంటే వీలులేదు. బెల్లం తయారుచేసిన వారిమీద పన్ను వేస్తే—ఇప్పటినుండి వేయాలిగాని రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో మేము వేస్తాము అనేది కరెక్ట్ కాదు. మోటర్ స్పిరిట్స్‌కు సంబంధించిన యాక్టు దీనిలో పెడితే—దానికి అభ్యంతరంలేదు ఇదివరకు విమానాలకు ఉపయోగపడేటటువంటి fuel కు exemption యిస్తూ వచ్చినాము. ఇది వేస్తే ఆ fuel కు exemptions యిప్పుడు ఉంటాయో పోతాయో అనేది తెలియలేదు. మొత్తం Act పోతున్నప్పుడు ఆ Act లో imbibe అయి కావలసి వచ్చేటప్పటికి వాళ్ళకు యిచ్చారు. నేను అప్పుడే అభ్యంతరం పెట్టాను. సామాన్యుడు చెల్లించేడబ్బు, దాని యొక్క ప్రయోజనం ఎవరో కొందరు విమానాలలో పోయేవారికి యివ్వడం న్యాయం కాదు. విమానాలలో వాడుతున్న fuel మీదకూడ విధిగా tax వేయాలని చెప్పాను. అదే యిప్పుడు కూడ చెప్పుతున్నాను. మొత్తంగా sales tax చాల విపర్యాసంగా వసూలు చేస్తున్నాము అని అనుకుంటాము గాని యిది ఏ పద్ధతిలో ఉన్నది అంటే-అవును పితకడానికి బలం లేదు. Commerce పెరగలేదు trade పెరగలేదు మన trade యితర రాష్ట్రాలలో trade పెరుగుదల గురించి ఆలోచించినప్పుడు యితర రాష్ట్రాలలో వాళ్ళు వేస్తున్న tax మన tax కు తేడా చూచినప్పుడు మన యొక్క consumption-groundnut oil లో Andhra 2% మైసూరు 2½% మద్రాసు 3% వేసినది. ఇప్పుడు అది మార్చబోతున్నారు. మహారాష్ట్ర 33% మనం యిప్పుడు మొత్తంగా పెంచే ఆలోచన చేస్తున్నాము. ఆయిల్ కేక్‌కు వీటికి యితర రాష్ట్రాలకు పోయి వాళ్ళమీద encroach చేసి మన యొక్క business ను దెబ్బకొట్టేటట్లు ఉండకుండా అక్కడ నుంచి తెప్పించుకొని evade చేసేటట్లుగా ఉండాలి. రు. 8 కోట్ల నుంచి 32 కోట్ల వరకు tax పెరిగింది గాని 8,88,70,000 రూపాయలు 1-4-1967 వరకు వసూలు చేయలేదు అని నిన్న నే మన్నకు ఒక list యిచ్చారు. అందులో ముఖ్యమైనది చెప్పుతున్నాను. Hyderabad-1. Rs. 20 lakhs Hyderabad-2. Rs. 8 lakhs. Hyderabad 2, additional—Rs. 10 lakhs.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—ఇది land revenue మాదిరి లేకపోతే Motor Bill మాదిరి కాదు. నేను suggestion చేస్తున్నాను. దీనిలో 10, 15 items ఉంటాయి. మనం first reading దాటి second reading కు వచ్చినప్పుడు ఒక్కొక్క item పైన గౌరవసభ్యులు చెప్పదలచుకొన్నప్పుడు ఒకరిద్దరు చెపితే It is more helpful to me and to you also. ఇది general గా మాట్లాడేది కాదు. Each item నేను సమాధానం చెప్పడం కష్టం. అందుకని second reading కు పోతే ఒక్కొక్క item వస్తుంది. ఒకరు యిద్దరు ముగ్గురు మాట్లాడండి, ఆ point of view ను stress చేయండి. అభ్యంతరంలేదు. After his speech, I suggest we take up clauses one by one.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—వారు చెప్పినట్లు అవన్నీ వదలివేసి general గా మాట్లాడుతున్నాను. Taxation, taxation వసూళ్ళు వీటి మీద మాట్లాడుతున్నాను, clauses వచ్చినప్పుడు we can discuss more on that.

దానికేమి అభ్యంతరంలేదు. Hyderabad లో యింతవరకు వసూలు చేయకుండా మిగిలిపోయినటువంటి outstanding arrears - Hyderabad-1-రు. 20 లక్షలు Hyderabad-2—రూ. 8 లక్షలు, Hyderabad-2. additional - Rs. 10 lakhs. Hyderabad-3-Rs. 31 lakhs, Hyderabad-4-Rs. 5 lakhs, Hyderabad-5. Rs. 12 lakhs. దాదాపు కోటి రూపాయలు ఒక్క హైదరాబాద్‌లోనే అవుపడుతున్నది. మచిలీ పట్టణంలో 10 లక్షల రూపాయలు వసూలు చేయాలి. విశాఖపట్టణం 10 లక్షల రూపాయలు. నిజామాబాద్ రూ. 10 లక్షలు, భువనగిరి 10 లక్షలు, ఒంగోలు రు. 8 లక్షలు, బాపట్ల రు. 5 లక్షలు, తెనాలి రు. 8 లక్షలు, గుంటూరు రు. 2 లక్షలు గుంటూరు అడిషనల్ రు. 8 లక్షలు. ఈ విధంగా చూస్తే రూ. 8,88,00,00 లు వసూలు చేయలేదని అంటున్నారు. కాల్‌డార్ చెప్పినది యథార్థం అవుతుంది. మనం పన్ను వేస్తున్నాము. మరింత పన్ను వేస్తున్నాము. ఎవరైతే పన్ను తప్పించుకొని పోతున్నాడో వాడు జన్మలో పన్ను చెల్లించకుండా తప్పించుకు పోతున్నాడు. ఎవరైతే న్యాయంగా పన్ను చెల్లిస్తున్నాడో వాడు భరించలేక అవస్థ పడుతున్నాడు. Consumer నెత్తిన పడుతున్నది. ఈ indirect taxes అనేది consumer ను Society ని మింగుతున్నవి. దీనిమీదనే మనం ఆధారపడేటట్లయితే tax వసూలు చేయకుండా చేసేటట్లయితే తప్పు అవుతుంది. దాదాపుగా 20% evasion ఉన్నదని ఏ report అయినప్పటికి వస్తున్నది. దానికొరకు ఏమి చేస్తున్నారు పెద్ద పెద్ద వాళ్ళందరు తప్పించుకొని పోయారు. చాల మందికి తెలుసు. లక్ష రూపాయలు చెల్లించని ఆయన నేను తప్పించుకొని పోయాను చూడమని చెపుతున్నటువంటి పరిస్థితులు ఉన్నాయి. ఆ వైపు ఏమి చేస్తున్నారు. High handed గా గిరిచేతికి యిచ్చేస్తే harassment వస్తున్నది. నోరుగల వాళ్ళను ముట్టుకోకుండా వదలిపెడుతున్నారు. నోరు లేని వాళ్ళమీద వేస్తున్నారు. ఈ tax కామధేనువే కావచ్చుగాని, ఈ ఆవు చివరకు ఎదురు తన్ని పాలు యివ్వలేకుండా-రక్తం పిండి ప్రజానీకానికి బాధ కలిగించేటటువంటి స్థితి వస్తున్నది. కనుక వసూలు చేసేది జాగ్రత్తగా చేయాలని కోరుతున్నాను. Details అన్నీ సెకండ్ రీడింగ్‌లో మాట్లాడుదాము అన్నారు కనుక ఈ బిల్లులో ఉన్నటువంటివి అదనంగా పన్ను వేసి యితర రాష్ట్రాలకు నష్టం, మనకు కలిసివచ్చేదానిలో నష్టం చేయవద్దని చెపుతున్నాను. దీనిలో కేంద్ర ప్రభుత్వానికి కూడ మనం ఒకమాట చెప్పాల్సిన అవసరం ఉన్నది. ఇదివరకు మనకు three taxes, textiles, Sugar tobacco, ఈ taxes మీద Central excise వేశారు. Central excise వేసినప్పుడు ఆ రోజు వాళ్ళు వసూలు చేసుకొన్న పన్నులో ఎంతయిస్తున్నారో అదే ఈ రోజువరకు యిస్తున్నారు. లెక్క వేసుకొనేటట్లయితే 8 కోట్ల రూపాయల నుండి 32 కోట్ల రూపాయలు. 4 times పెరిగింది. Central Government కు కూడ 4 రెట్లు వస్తున్నది, కానివాళ్ళు మనకు ఆ old amount నే యిస్తున్నారు. ఇది తప్పు కనుక కేంద్ర ప్రభుత్వం తాను వదులుకొని ఆర్థిక వనరులు పెరిగేందుకు, Centre additional excise రద్దు చేసి States కు యిస్తే Sugar మీద, textiles మీద tobacco మీద మనం వేసుకోవచ్చు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వమును మన ప్రభుత్వము అడిగినట్లయితే దానిని బలపరచడానికి

మేము సంసిద్ధంగా ఉన్నాము. అది ముందు తేల్చుకు వచ్చేటట్లయితే ఎక్కువ మొత్తం వస్తుంది కనుక ఆ మొత్తం వచ్చిన తరువాత యిది తీసుకొనేటట్లయితే ఉపయోగపడుతుందని మనవిచేస్తూ ముగిస్తున్నాను.

Mr. Deputy Speaker:—Now, there are about 20 Members who have expressed their desire to speak. On the 13th, we had general discussion. Today, we have got to take up the Bill clause by clause. If all the members feel that they should have an opportunity to speak, they must take as little time as possible so that we may be able to complete the Bill by 8 P. M.

An hon. Member rose—

Sri T. Nagi Reddy :—Although it looks like a very small Bill, it is a very important Bill in which a number of articles are being taxed. As a matter of fact, any Goverement would like to refer such a Bill to the Select Committee.

Mr. Deputy Speaker :— What is suggested is that discussion can be had on the clauses.

Sri T. Nagi Reddy :—Clauses are different from certain general observations that have got to be made in the process of the taxation concept itself, the methods adopted, the Why of the taxation and the where of the taxation.

Mr. Deputy Speaker :—The point is, how to cover all the 20 speakers in the limited time at our disposal.

Sri T. Nagi Reddy :—After all, Government must be able to tell us, if they want to tax a certain section of the society what profits they are making and on what articles, so that they are required to mop up the extra profits by way of extra taxation. The Government does not come forward with any explantion and what is this Assembly for? I have got some fundamental criticism to make on the way this Bill is being brought.

श्री बदरीविशाल पित्ती :—अध्यक्ष महोदय, श्री नागिरेड्डी ने जो कहा वह बिल्कुल दुरुस्त कहा। मैं उन की ताईद करता हू क्योंकि इस बिल को इस समय पर क्लाज बाई क्लाज चरचा करनें से काम नही चलेगा। हमको बुनयादी छीजों पर अपनी राय व्यक्त करना है इस के लियें समय निकालना चाहिये।

मिस्टर डिप्टी स्पीकर :—लेकिन बीस मेंम्बर तो बात नहीं करसकेंगें।

As I said, there are about 20 members who would like to speak. I don't think everybody will get an opportunity. A few members could avail of the opportunity and then we can take up clause by clause reading. If any general principles are to be touched upon, it will be covered in the winding up speech.

Sri T. Nagi Reddy :—That is a different matter, Sir. As a matter of fact, it is my opinion that a taxation bill should come up only after the Budget is discussed fully in which case the discussion would have been thorough, but it was in the goodness of the Government

ment in its own interest to bring up the taxation Bill before the Budget was discussed. And therefore what are we to do? We will have necessarily to discuss the consequences of the budget and this Bill together. We are placed in a very difficult situation if the Government wants to take law into its own hands and act.

Mr. Deputy Speaker :—I do not know how many have participated in the general discussion on the 13th. If anybody has participated, this views must have been known.

Sri T. Nagi Reddy :—I have not gone through the names of the persons who have spoken on the 13th.

Mr. Deputy Speaker :—As it stands now, all the list cannot be covered.

Sri T. Nagi Reddy :—In which case let us have general discussion today and take up clause by clause discussion after the general budget is over within which time the Select Committee can go into the whole process.

Mr. Deputy Speaker :—I don't think it will be possible.

Sri T. Nagi Reddy :— I don't think the Chief Minister is encountering so much financial troubles that he wants the Bill to be passed here and now. Is the Government so much broken? Can't they wait for two or three months?

Mr. Deputy Speaker :—Should we not reduce the timing of the discussion?

Sri T. Nagi Reddy :—Reducing the time to increasing the burdens on the people! It is very unfortunate.

Sri Ch. Rajeswara Rao :— All the aspects have got to be covered by the speakers.

Mr. Deputy Speaker :—If the House wants discussion, we will have to restrict the timing of each member.

Sri K. Brahmananda Reddy :— What is there? If the Bill can be completed by 8 P. M., I will be happy.

శ్రీ జి. లచ్చన్న:—ఏది ఏమైనా ఎనిమిది గంటలలోగా యిది పాసయిందని స్పీకర్ గారు డిక్లేర్ చేసేస్తే చాలు అనే పద్ధతిలో ముఖ్యమంత్రిగారు చెబుతున్నట్లుగా కనబడుతున్నది. సభ్యులు చాలామంది యిది చాలా సీరియస్, ముఖ్యమైనదిగా పరిగణించడం జరుగుతున్నది. దీనివలన ప్రజలపై భారం మరింత విపరీతంగా పెరగబోతున్నది. దీనికి గవర్నమెంటు అమెండుమెంట్సు వున్నవి, సభానాయకులు తొందరపెట్టడంగాకుండా, సభ్యులు సాకల్యంగా దీనిని చర్చించవలసిన అవసరమున్నది. 8 గంటలలోగా అయిపోయేట్లుగా చర్చ కొనసాగించాలనేవిధంగా మాట్లాడడం మంచిదికాదనుకుంటాను.

శ్రీ టి. నాగిరెడ్డి:—ఇప్పటికీ యింకా వారు అమెండుమెంట్సు యిస్తున్నారు. ఇప్పటికీ యింకా సంతృప్తి లేకుండా ఫైనాన్స్ డిపార్టుమెంటు అంతా,

సెక్రెటేరియట్ అంతా కూర్చుని యింకా amendments పంపిస్తున్నారు. "And we are not given any chance even to think or talk about or discuss about it and to request the people as to what their opinions are. I really wonder what type of administration we are running to-day.

శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి:— ఆవేశపడకండి. గౌరవసభ్యులందరికీ అనుకూలంగా వుండే నిమిత్తమే సేవావిధంగా మనవిచేశాను. నేనెవరినీ మాట్లాడవద్దనడంలేదు. వివరంగా చర్చించండి. నాకు అభ్యంతరంలేదు. I think it will be more useful and profitable.

శ్రీ టి. నాగిరెడ్డి:—నాకే amendments యిప్పుడు యిచ్చారు. మాకు ఆలోచించుకొనడానికి అయిదు నిముషాలుకూడా వ్యవధిలేకపోతే ఎలా ?

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి:—ఆలోచించండి.

శ్రీ టి. నాగిరెడ్డి:—ఒకప్రక్కన డిస్కషన్ జరుగుతూవుండగా amendments యిచ్చి ఆలోచించండి అంటే ఎట్లా వీలవుతుందనుకుంటున్నారు ? Does he mean to say that I have got a huge Secretariat to give my opinion and to give me the data ? We are not voting machines ; we are thinking beings.

శ్రీ అహమ్మద్ హుస్సేన్:—ముఖ్యమంత్రిగారు రేపటివరకూ టైము యిస్తే బాగుంటుంది. ఇవాళ డిస్కషన్ పూర్తి అయిన తరువాత item వారీగా తరువాత తీసుకుంటే బాగుంటుందని నా ఉద్దేశం.

Mr. Deputy Speaker:—We'll see.

శ్రీ కె.సి. శ్రీరంగయ్య శెట్టి (సింగనమల):—అధ్యక్షా, యీ జనరల్ సేల్సు టాక్సు బిల్లును బలపరుస్తూ నేను కొన్ని విషయాలు ప్రభుత్వదృష్టికి తీసుకువస్తాను. 57 వ సంవత్సరంలో— G. O. No. 2328, dated 13-12-57 ప్రకారంగా Central Government, State Government టెక్స్టయిల్స్ అన్నింటిపై సేల్సు టాక్సు లేకుండా ఆమోదించారు. ఇప్పుడు మన ప్రభుత్వం క్లాత్ ముక్కలపై కూడా సేల్సుటాక్సు విధిస్తున్నది. ఇవిగో యీ ముక్కలు చూడండి (గౌరవ సభ్యుడు క్లాత్ పీసెస్ సభకు చూపించారు) యీ చిన్నచిన్న ముక్కలపై సేల్సు టాక్సు వేస్తే వారు ఏ విధంగా సేల్సుటాక్సు కట్టగలరు ? ఏ విధంగా లెక్కలు వ్రాయగలరు ? ఏ విధంగా వాటిని మెయిన్‌టెయిన్ చేయగలరు ? ప్రభుత్వం వారు తప్పకుండా యీ విషయాన్నిగురించి ఆలోచించాలని కోరుతున్నాను. 6 అంగుళాలనుండి పన్నెండు అంగుళాలవరకూ వుండే పీలికలు. బొంబాయినుండి ఆంధ్రప్రదేశ్ కంతటికీ వీటిని రూపాయిపావలా, రూపాయిన్నర లెక్కన చీప్‌గా సప్లయ్ చేస్తారు. వారి నిప్పుడు లెక్కలు చూపించమంటారు. వారేవిధంగా చూపించగలరు ? ఈ బిల్లుద్వారా రెడిమేడ్ దుస్తులపైకూడా సేల్సుటాక్సు వేయబోతున్నారు. ఇంక తొడుక్కోడానికికూడా టాక్సు వేస్తే బాగుంటుందనుకుంటాను. సెంట్రల్ గవర్నమెంటు, స్టేటు గవర్నమెంటు 57 లోనే దీనిని తీసివేశారు. మళ్ళీ యిప్పుడు తీసుకొచ్చిపెడుతున్నారు.

ఇంక ఆయిల్ విషయమున్నది. 2% నుండి 8% చేస్తున్నారు. గ్రౌండ్‌నట్ ధర యిప్పటికే కె. జి. 10 రూ.లుగా చాలా మందకొడిగా వున్నది. రైతులకు, వ్యాపారస్థులకు గిట్టుబాటు లేనివిధంగా వున్నది. ఇంకా వేస్తున్నాం ఇప్పుడు. వ్యాపారస్థులు వ్యాపారం చెయ్యాలా, అక్కరలేదా? ప్రభుత్వం యీ విషయాలన్నీ చాల జాగ్రత్తగా, వ్యాపారస్థులకు సరియైన అవకాశం యిచ్చే విధంగా ఆలోచించాలి. దీనిని సెలెక్టు కమిటీకి పంపించాలని కోరుకున్నాను.

(శ్రీ) ని. పాలవెల్లి :—అధ్యక్షా, ఈ సంవత్సరం ప్రారంభంలోనే ప్రజలపై పన్నులభారం మోపే బిల్లును ప్రవేశపెట్టడం చాలా బాధను కలుగజేస్తున్నది. బడ్జెటుముందు పెట్టుకుని, బడ్జెటులో ప్రభుత్వం ఏమిచేయ సంకల్పించుకున్నదో తెలియని పరిస్థితులలో ముఖ్యమైన ఒక మనీబిల్లు తీసుకురావడం—యిది అట్టే మంచి సాంప్రదాయం కాదని అనిపిస్తున్నది. ఏదో విధంగా కొంత ధనాన్ని రాబట్టుకోవాలనే దుస్సంకల్పంతో, దుస్సాహసంతో ప్రభుత్వం యీ విధంగా చేస్తున్నట్లు కనబడుతున్నది తప్ప అంతకంటే సమంజసమేమీ కనిపించడంలేదు. ఈ బిల్లులో కొత్తగా అనేకరకాలుగా పన్నులు వేయడానికి ప్రభుత్వం సంకల్పించినట్లుగా మనకు అర్థం అవుతున్నది. అంతేగాక, వ్యవసాయ దారుడైతేనేమి, కూలి అయితేనేమి, కార్మికుడైతేనేమి వీరందరిపైనా విపరీతంగా భారం పెంచే యీ బిల్లును తీసుకువచ్చి 'యిది చిన్నబిల్లు, దీనిపై పెద్దగా చర్చ అనవసరం' అనే ధోరణిలో ప్రభుత్వం చెప్పడం చాలా బాధాకరంగా వున్నదని మనవి చేస్తున్నాను. ఒక ప్రక్కన అధికోత్పత్తిని సాధించడానికిగాను వ్యవసాయ దారుడికి ఏ విధంగా ప్రోత్సాహం కలిగించాలి అని వుపన్యాసాలు చెబుతూనే మరొక ప్రక్క ఆతన్ని ఏ విధంగా క్రుంగదియ్యాలి, ఏవిధంగా సర్వనాశనం చెయ్యాలి అనే ధోరణిలో ప్రభుత్వం వ్యవహారం చేస్తుంటే యిది దేశానికి ఎంత తీవ్రమైన నష్టాన్ని తెచ్చిపెడుతుందో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. రైతు అంటే ప్రభుత్వానికి ఎటువంటి అభిప్రాయం వుందో అర్థంకావడంలేదు. డీలర్ డెఫినిషన్ క్రింద అవన్నీ తీసుకొచ్చి లెక్కలు చూపించమంటే అతను ఏమి చేయగలడు? అతనికి గుమాస్తాలులేరు, అతనికి ఉద్యోగులు లేరు; అసలు యీనాడు రైతులలో చదువుకున్నవారు ఎంతమంది వున్నారు? వారేవిధంగా యీ లెక్కలన్నీ చూపించాలి? ఉత్పత్తి చేసిన చెరకునుండి బెల్లం తయారుచేసి అమ్ముకోలేని పరిస్థితిలో అతనువుంటే అతనికి యీ లెక్కలు తయారుజేసే శక్తి వుందనే ప్రభుత్వం అనుకుంటున్నదా? ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. 68 వ సంవత్సరంలో పాస్ అయ్యే యీ బిల్లు 68 ఆగస్టునుండి అమల్లోకి వస్తుంది. రేపు వ్యవసాయదారుడిని అప్పటి లెక్కలన్నీ చూపమంటారు. రెవిన్యూ ఉద్యోగులు, కమర్షియల్ టాక్స్ ఉద్యోగులు, గ్రామాధికారులు అతనిపై విజృంభిస్తారు. ఆనాళ వీళ్లు యీ లెక్కలు అడుగుతారని వ్యవసాయదారుడు వూహించి ఆ లెక్కలన్నీ ఎప్పటికప్పుడు తయారుజేసి పెట్టుకుంటాడా? 68 నుండి లెక్కలు చూపమంటే వారేవిధంగా చూపించగలరు? గ్రామాలలో నిరక్షరకుక్షులై బాధపడుతూవుంటే వారిని యిటువంటి కార్యక్రమంతో మరింత

బాధపెట్టడానికే ప్రభుత్వం పూనుకున్నదనుకోవలసివస్తున్నదితప్ప మరేమీ కాదని గమనించవలసివుంటుంది. దీనిని వెంటనే తొలగించవలసిందిగా కోరుతున్నాను.

ఈ పన్నువల్ల లయబిలిటీ వున్నది. కంటిన్యూయస్‌గా ప్రతి సంవత్సరం పేబిల్సు తయారుచేయాలి, సేల్సు రశీదులు తయారు చేయాలి — వీటన్నిటికి అవకాశం చాలదు. మా ప్రాంతంలో కొంతమంది వ్యవసాయదారులు బళ్ళమీద ధాన్యం తీసుకుపోతా వుంటే సేల్సు టాక్సువారు అపి, దౌర్జన్యంగా అల్లరి చేసినట్లు తెలుస్తోంది. ఆఫీసరులకు లొంగి రోవయిస్తున్నారన్నామాట. ఉద్యోగస్థులను రైతుల మీదకు ఉసిగొల్పుతున్నారన్నారు. ప్రభుత్వం యీ విధంగా ఒక వన్నాగం పన్నిందనిపిస్తోంది. లెక్కలు లేనప్పుడు బెస్ట్ జడ్జిమెంటుకు వదలుతారు, అ బెస్ట్ జడ్జిమెంటు అనేది మరి దారుణం అవుతోంది. రైతులను యీ చట్టములోకి యీడవకుండా తప్పించవలసిందిని బ్రహ్మానందరెడ్డిగారిని హృదయపూర్వకముగా కోరుతున్నాను. చేతివృత్తులవారు, సిల్కునేసేవారు వెదుళ్లు పనిచేసేవారిమీద — వీరిమీద పన్ను వేయడానికి ప్రభుత్వం సంకల్పించింది. ట్యూబుల మీదకూడ రూపాయికి 9 పైసలు వేస్తామని సూచించారు. ప్రతి ఐటమ్ మీద కూడ పన్ను హెచ్చు అవుతోంది. ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో నూటికి 80 వంతులు అనేక విధాలుగా రైతులే చెల్లిస్తున్నారు. వీరిమీద యింకా అధికంగా భారం వేస్తే రైతులను సర్వనాశనమయ్యే పరిస్థితి ఆసన్నమవుతోంది కాబట్టి ప్రభుత్వం మళ్లా ఆలోచించి యీ బిల్లును ప్రజాభిప్రాయానికి పంపించవలసిందిగా కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:— అధ్యక్షా, ఇప్పుడు మళ్లా అమెండుమెంట్సు వచ్చాయి. ఈ పద్ధతిలో.........

శ్రీ జి. లచ్చన్న:— అధ్యక్షా, గవర్నమెంటువారు ఇప్పటికిప్పుడు అమెండుమెంట్సు పంపిస్తున్నారు. వారికి అవకాశం వున్నదనుకోండి. వాటి మీద మేము సవరణలు మళ్లా పెట్టడానికి అధ్యక్షులు మాకు అనుమతి యిస్తారా, డసన్‌గావారొక ప్రతిపాదన చేసినప్పుడు చర్చించడానికి, సవరణ యివ్వడానికి సభ్యులకు హక్కు ఉన్నదని నా నమ్మకం. దీని గురించి తమరు ఒక రూలింగు యిస్తే బాగుంటుంది.

శ్రీ టి. నాగిరెడ్డి:— ఒక బిల్లుకు అమెండుమెంటు యివ్వడం మా హక్కు. గవర్నమెంటు అమెండుమెంట్సు యిచ్చినది, వాటికి మా అమెండుమెంట్సు యివ్వడానికి మాకు హక్కు ఉన్నది. వారు యిప్పుడు యిచ్చే హక్కువుంది, మేము సవరణలు వాటికి యిచ్చే హక్కుకూడ వుంది. It is an inalienable right of the House. I can go on giving amendments, even at the time of just aminute before taking the vote. let me be very clear about it. The Chair cannot restrict our right, sofar as we are concerned.

మిస్టర్ స్పీకర్. — మన దగ్గర క్వెశ్చను ఏమంటే — అమెండుమెంటు వచ్చాక — తమ అమెండుమెంటు వారు ఒప్పుకుంటారా, లేదా — డిస్కషనులో

ఆ క్లాజు వచ్చినప్పుడు చర్చజరిపించే పద్ధతి ఇప్పటివరకుకూడ జరిపించాము. వ్రాతపూర్వకంగా రైము యిచ్చి చేసినది లేదు.

శ్రీ జి. లచ్చన్న:—ఆ సాంప్రదాయం సభానాయకులు ప్రారంభించడంతో వస్తుంది. సభానాయకులు వ్రాతమూలకంగా యిచ్చి మాట్లాడుకోండి అంటే మంచిది కాదు. తమరు మాకు యీ అవకాశం తప్పనిసరిగా యివ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—ఇప్పటివరకు చేసినదేమంటే—గవర్న మెంటు అమెండుమెంట్సు వచ్చినతరువాత మీపైవునుంచి ఒక సజషను వుంటె గవర్న మెంటు దానిని ఒప్పుకునేటట్లయితే తమరిని వ్రాసివ్వమని చెప్పడం జరిగింది. అసలు అమెండుమెంట్సుకు సమయం యిచ్చాము.

శ్రీ జి. లచ్చన్న:—వారికి యిట్లా యిచ్చే అధికారం వున్నప్పుడు సభ్యులకు కూడ మళ్లా సవరణలు యిచ్చే అధికారం వున్నది.

Sri C. V. K. Rao: I raise a point of order and request the Chair to give a ruling on this point. The Minister has piloted a bill, but he is not present in the House now. Amendmant after amend ment is being thrown on our table. This is an importa t thing: when his bill is being discussed, should he not be present here. It is a taxation Bill also.

Mr. Deputy Speaker :— It is nowhere laid down that the Minister should be present, when the Bill is being discussed.

Sri C. V. K. Rao:— Even granting that....

Mr. Deputy Speaker:— There is no point of order.

Sri C. V. K. Rao:- Whent his Bill is being discussed here. and when we are giving amendments to it, he goes round and in between he throws on our tables some amendments. That is not a proper method, nor is there any propriety in it. By what rule and by what authority is he authorised to do it?

Mr. Deputy Speaker:- He has got a right.

Sri C. V. K- Rao :- I do not think he has got it.

Mr. Deputy Speaker:- He has got it.

Sri C. V. K. Rao:- I have never come across such a thing during this one year of my experience in this House. Under what provision has he got the authority to throw amendments ?

Sri T. Nagi Reddy:- I want to protest on a particular matter. That it is a very bad procedure. డిస్కషను జరుగుతున్నప్పుడు ఒక సీరియస్ బిల్లు మీద మా పాయింట్ ఆఫ్ వ్యూ, వారి పాయింట్ ఆఫ్ వ్యూ చెప్పిన తరువాత మధ్యలో ఏదైనా ఒక కాంప్రామైజుగా అమెండుమెంటు పెట్టడానికి వచ్చినప్పుడు అదా, ఇదా అని ఆలోచించి అమెండుమెంటు యివ్వడం ఒకపద్ధతి.

అది డిస్కషను ప్రాసెస్‌లో వచ్చిన అభిప్రాయాల సమ్మేళనంకోసం అది ఒక పద్ధతి, కాని, ఇప్పుడు ఒక బిల్లు ఎందుకు సెలెక్ట్ చేశారో కొన్ని కారణాలు చెప్పారు. ఆ కారణాల గురించి మేము యింకా చర్చించకముందే దానికి కొన్ని సీరియస్ అమెండుమెంట్సు తెచ్చి మా ముందు పెట్టుతున్నారు. మేము వాటిని స్టడీ చేయడం ఎప్పుడు, సవరణలుయివ్వడం ఎప్పుడు, Members who have already spoken on this Bill yesterday-what are they to do ? They have to give their opinions again. Is this the method of doing things? let us stop the discussion now and send it to the Select Committee take it-up after six months.

Mr. Deputy Speaker:- That is another thing. We are at the stage of first reading.

శ్రీ టి నాగిరెడ్డి:- క్లాజువచ్చినప్పుడు డిస్కస్ చేయడం అనేదానికి నేను ఆక్షేపణ తెలియజేస్తున్నాను. I want to protest in the most serious manner that this is a most undemocratic procedure that the Government has been following. And not only in a taxation Bill, it is a continuous process in respect of all Bills that the Government has been adopting this very obnoxious formal method. That is very bad.

Sri C V. K. Rao :—The only amendment which the Minister who is piloting the Bill can give is to refer it to the Select Committee for to circulate it for public opinion. He cannot give any other amendment when the Bill is in the process of discussion. I therefore, request the Chair to give a ruling. It cannot be allowed this way. The other alternative for the Minister is to withdraw the Bill.

శ్రీ కె గోవిందరావు :— ఇదివరకు యిచ్చిన బిల్లులో మూడు పైసలు బెల్లం మీద వేస్తారని వున్నది, ఇప్పుడు అమెండుమెంటులో చూస్తే 6 పైసలు అని వుంది.

శ్రీ టి. నాగిరెడ్డి :—నాలుగురోజుల నుంచి మూడు పైసలు అనే అభిప్రాయములో వున్నాము. దానికి కావలసిన ఇకనమిక్స్, ఆర్గ్యుమెంట్సు చదివాము. యీ నాడు 6 పైసలు అంటే రేపు 12 పైసలు అనవచ్చు. Tomorrow he may say 12 np. Nothing will prevent him. What is the thinking behind it? Is it not necessary for him to tell us why he has put it at 6 np. ? Government cannot do things like this.

శ్రీ బి లచ్చన్న :—ఈ క్షణంలో సర్క్యులేట్ చేసిన మరొక అమెండుమెంటు తమరు పరిశీలించాలి. Sub-section (3) shall be deemed to have come into force on the 1st August 1963 and shall remain in force upto the date on which the provisions of Section 13 come into force". 1963 ఆగస్టు ఒకటవ తేది నుంచి అమలు చేస్తామని యీ అమెండుమెంటు వుంది సీరియస్ అండ్ సబ్‌స్టాన్షియల్ ఎఫెక్టువున్న అమెండుమెంట్సు యీ

ఆఖరు క్షణంలో తెచ్చిపెట్టి, ఇదివరకు మాట్లాడిన సభ్యులు తమ అభిప్రాయాలు చెప్పుకోడానికి అవకాశం లేకుండా చేసి, ఇట్లా హారీబరి చేయడం న్యాయం కాదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—ఇప్పుడు డిస్కషను జరుగుతున్నదికదా.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—డిస్కషన్ జరుగుతున్నమాట నిజమే. ఒకటి రెండు అమెండుమెంట్సు కాదు. ఉదయం యిచ్చినవి కాకుండా, ఇప్పుడు నాలుగైదు అమెండుమెంట్సు వచ్చాయి, మూడు పైసలను 6 పైసలు చేయడం, 68 నుంచి దీనిని అమలు చేయడం—ఇవన్నీ ఎట్లా వస్తాయి? ఇది వాలిడెట్ చేయడానికా, అందరిపైన లాగడానికా—యీ పాయింట్సు అన్నీ వచ్చాయి. వాటికేమీ చెప్పకుండా యిప్పుడిట్లా చేయడానికి మేము తయారుగా లేము. అమెండుమెంట్సు స్టడీచేయడానికి వాటిపై తిరిగి మేము అమెండుమెంట్సు ఇవ్వడానికి time కావాలి కదా! 20 మంది ఉపన్యాసాలు చేయవలసిఉండనే ప్రశ్న కానేకాదు. గవర్నమెంటు అమెండుమెంట్సు move చేసిన తరువాత విషయం మరొక స్థాయికి వచ్చింది.

The Minister has no right to give amendments to the Bill that he has piloted. He is totally changing the purport of this Bill when we are discussing the bill, the purport of the Bill is being changed and the amendments now given totally change the purport of the Bill. He has no right to give the amendments. He has violated the provisions of the rules of this House.

Mr. Deputy Speaker :—I do not think, the hon. Member can say that he has no right.

శ్రీ టి. నాగిరెడ్డి :—ఒక బిల్లు మా చేతికి ఇచ్చిన తరువాత దానికి అమెండుమెంట్సు ఇచ్చే అధికారం ఆయనకు ఉన్నప్పుడు మాకు కూడా దానిపై అమెండుమెంట్సు ఇవ్వడానికి ఏ 48 గంటలో time కావాలి కదా, When he has got that right to give amendments of that nature, we have got right to take 2 or 3 days and give our own amendments to those amendments. I therefore request that the Speaker should adjourn this House, stop discussion on the Bill, allow us to study the Bill properly and give our amendments, and then re-discussion on the Bill can take place.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఇప్పటి వరకు జరుగలేదు, బిల్లు వచ్చిన తరువాత ఫలానా date వరకు అమెండుమెంట్సు ఇవ్వాలని అన్నాము. ఆ ప్రకారం జరిగింది. మీ objections ఏమైనా ఉంటే చెప్పవచ్చు.

శ్రీ సి. హెచ్ రాజేశ్వరరావు :—ఇంకా అమెండుమెంట్సు వస్తూనే ఉన్నాయి. వాటిని గురించి ఆలోచించడానికి మాకు time కావాలి, మేము మీ రక్షణ కోరుతున్నాము. ప్రజాస్వామ్య పద్ధతుల ప్రకారం ఒక బిల్లు వచ్చిన తరువాత దానిలో తీవ్రమైన సవరణలు వచ్చినపుడు వాటిని consider చేయడానికి అమెండుమెంట్సు ఇవ్వడానికి మాకు time కావాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—గవర్నమెంటు అమెండుమెంట్సు ఇచ్చినది, మరల మీరు అమెండుమెంటు ఇవ్వవచ్చును, ఇందులో serious ఏమి వున్నది.

Sri T. Nagi Reddy. —What are the reasons ? They must give us the reasons. They must explain. We must also think about it.

శ్రీ కె. రామనాధం :—మా voice express చేయడానికి అవకాశం లేకుండా last minute వరకు అమెండుమెంట్సు తెస్తూంటే ఎట్లా ?

Mr Deputy Speaker :—I can understand, you require some time.

శ్రీ కె. గోవిందరావు :—బెల్లం గురించి తీసుకోండి. అందులో తెచ్చిన అమెండుమెంటు చాలా serious..

Mr. Deputy Speaker : —We will be setting up a new convention.

Sri K. Govinda Rao :—We will be setting up a new convention, if we are not given some time to understand and give amendments to the Bill. తమరు సేల్సుటాక్సు బిల్లు సెలక్టు కమిటీలో కూడా ఉన్నారు. ప్రజలకు దానికి ఉండే సంబంధ బాంధవ్యాలు తమకు తెలుసు, బిల్లును ప్రవేశ పెడుతూ objects and reasons లో బెల్లంపై మూడు నయాపైసలని చెప్పి ఇపుడు 6 నయాపైసలు చేస్తే 15 నిముషాలు తరువాత 12 నయాపైసలని మరొక అమెండుమెంటు ఇస్తారు. మాకు మీ ప్రొటక్షన్ అక్కరలేదా ?

Sri T. Nagi Reddy :—I would like to ask what was the purpose of this Bill. Why was this Bill brought ? Why is it that it was so suddenly changed within a matter of 24 hours from 3 Paise to 6 paise.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ;—ఏదైనా మరొక burden తక్కువ చేసి దానికి పెంచి ఉండవచ్చునుకదా.

Sri T. Nagi Reddy :—There is no thing like that. We are not at all interested in what the Government is thinking. We are interested in a particular Bill. బిల్లును ప్రవేశ పెట్టి ఫలానా తేదీలోపల అమెండుమెంట్సు ఇవ్వాలని అన్నారు. మేము కొన్ని అమెండుమెంట్సు ఇచ్చాము; మా అమెండుమెంట్సును కాదని తన బిల్లును కాదని క్రొత్త అమెండుమెంట్సు మాముఖాన పడవేశారు. మేము ఏమి అనుకోవాలి. ప్రభుత్వానికి ఒక పాలసీ పద్ధతి, programme లేదని ఇష్టంవచ్చిన విధంగా కదలిపోతుందని, ఎవరి బుర్రలోనికి వచ్చినదైనా చట్టంక్రింద వస్తుందని అనుకోవాలా ? Has this Government no policy ? Has it no programme ? Has it no direction ? If they do not have a direction, we cannot allow the Government to run in the manner in which it is doing. I would say, stop this discussion here in the interests of the House, in the interests of democracy. Allow us to study the Bill *de novo* and give amendments as we like after, say, 24 hours. Till then I would suggest to the Chair that any other manner of procedure adopted here would be against the democratic principles and I must seriously protest against it and take whatever action I think is necessary to protest against this.

Mr. Deputy Speaker :—That we could adjust, if the hon. Members are giving any more amendments.

శ్రీ టి. నాగిరెడ్డి :—గవర్నమెంటుకు అడ్జస్టబుల్ టెంపరిమెంట్ లేదు. మేము అడ్జస్ట్ చేసుకోవాలా ?

Sri G. Latchanna :—Government never comes forward for adjustment. అడ్జస్టు చేసుకోవాలని తమరు అంటున్నారు. అమెండుమెంట్సు వచ్చినపుడు చెప్పవచ్చును కదా అంటున్నారు. టెక్నికల్‌గా చూసి ఇది అమెండుమెంటు కదా అంటున్నారు ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టంకదా ప్రతిపాదనలను దానివల్ల మార్చి వేస్తున్నారు. సవరణల పేరుతో fundamental basis నే మార్చివేస్తున్నప్పుడు fresh bill రూపంగా సభముందు పెట్టాలే కాని సవరణ రూపంగా కాదు. 1969 ఆగష్టు 1 తేదీనుంచి అమలులోనికి వస్తుందని కాని మూడు పైసలకు ఆరుపైసలు చేయడంకాని సవరణలు అనడంకంటె బిల్లు fuadamental basis నే change చేస్తున్నామని చెప్పవలసి ఉంది, ఇటువంటి ప్రమాదకరమైన మార్పులు ప్రవేశపెట్టినపుడు ఈ చర్చను తాత్కాలికంగా ఆపుచేసినట్లయితే బాగుంటుంది. ప్రభుత్వానికి ఈ సాయంకాలానికో రేపు ప్రొద్దుటికో ఇంకా సవరణలు ఇచ్చేబుద్ధి పుట్టవచ్చును.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అమెండుమెంట్సు ఫలానా తారీఖు లోపులో ఇవ్వాలని అన్నారు. బిల్లును substantial గా change చేసే అమెండుమెంట్సు ఇచ్చి అమెండుమెంట్సు యిచ్చే అధికారం గవర్నమెంటుకు ఉందని అంటే మేము చేసే చర్చ నిష్ప్రయోజనం అవుతుంది. తమరి ప్రొటక్షన్ కావాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—మీరు ఇప్పుడేదైనా అమెండుమెంటు ఇస్తే తీసుకోవచ్చును. అడ్జస్ట్ చేసుకోవచ్చును.

Sri Vavilala Gopalakrishnayya :—Then, on a point of order, Sir—బిల్లానికి సంబంధించి మూడు పైసలు tax చేయడానికే గవర్నరుగారినుంచి పర్మిషన్ ఉన్నది. ఆ tax ను ఆరు పైసలు చేయడానికి పర్మిషన్ ఉన్నదా ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— మొత్తం Money Bill; దానికి పర్మిషన్ ఉన్నది.

శ్రీ టి. నాగిరెడ్డి :—కాదు, ఏదైనా Money Bill ప్రవేశపెట్టేటప్పుడు ప్రధానమైన financial clauses కు గవర్నరు పర్మిషన్ కావాలి. వారు పెట్టిన బిల్లులో కొన్ని financial clauses ఉన్నాయి. వాటికి గవర్నరు ఆమోదం ఇచ్చారు. ఆ clauses ను fundamental గా change చేసినపుడు తిరిగి గవర్నరు ఆమోదం కావాలి. అది లేకుండా బిల్లును ఈ సభ చర్చించడానికిలేదు; పాస్ చేయడానికి లేదు

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—Money Bill కాబట్టి చర్చించవచ్చును.

శ్రీ జీ. లచ్చన్న:- మూడు పైసల మీద చర్చించాలన్నారు కాని ఆరు పైసల మీద కాదు.

మిస్టర్ డిప్యూటి స్పీకర్:- గవర్నరు పర్మిషన్ Money Bill అని.

Sri T. Nagi Reddy:- If any question arises whether a Bill or an *amendment is such a one that it cannot be introduced or moved save* with the previous sanction or recommendation of the President or the Governor as the case may be . ....... the question shall be referred to the authority which would have power to grant the previous sanction or recommendation.

Who has recommended it? The recommendation has come from the Governor If it was necessary, the decision of that authority on the question shall be final.

The problem here is, the Governor has given the sanction for 3 Np. how is it that the Governor has given sanction again for 6 Np. If he has given sanction, why is it that sanction was not contained in the amendment that has been dropped on our Table.

Mr. Deputy Speaker:- I can inform the House the sanction received from the Governor. It reads:

" In pursuance of Clause 1 of Article 307 of the Constitution of India, I, Pottam Thanu Pillai, Governor of Andhra Pradesh hereby give my recommendation to move the amendment mentioned in the annexure below to the Andhra Pradesh General Sales Tax Amendment Bill 1968.

Mr. Deputy Speaker:- Here, for jaggery in the second Schedule to the principal Act in item 9 for the entry in column 3, the following entry shall be substituted viz., 3 paise in the rupee; After item 10, the following item and the entries relating thereto shall be added viz., 'Jaggery' at the point of first purchase in the State .. . 6 paise in the rupee, provided that a rebate of 3 paise in the rupee shall be allowed on the jaggery purchased and consumed in the State in accordance with such rules as may be prescribed దానికి గవర్నరు శాంక్షను వచ్చింది.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య:- అయితే గవర్నరు పర్మిషన్ తీసుకుంటే బిల్లులో ఎందుకు ఉదహరించలేదు? Why was it not mentioned? Why now as an amendment it is mentioned? If there is the consent fom the Governor to enhance to 6 paise, if it is already given, why did not the Bill contain and now the amendment is given?

Mr. Deputy Speaker:- Subsequently they must have obtained and brought it here.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య :- ఏయే తేదీలలో ఉన్నాయో చెప్పండి When was the date?

Mr. Deputy Speaker :- I will give you the date. All that we want is అమెండుమెంట్సు యివ్వడానికి టైము యివ్వాలనేది ఒకటే పాయింటు. డిస్కషన్ అయినప్పుడు తమరు యిస్తే సరిపోతుంది

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— తమరు యిందాక శెలవిచ్చారు. కుమిటంకు దీనిలోంచి హెచ్చించి, యింకొక దానిలో తగ్గిస్తున్నారన్నారు.

Mr. Deputy Speaker :—Once or twice, I think we have been doing this. It may be my guess. I do not think it is a fact.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అది ఫ్యాక్టు కాదని మేము వింటున్నాము. తమరు ఊహించారు. మేము కూడా ఉహించడానికి పుస్తకాలు వెతకాలి. ఇంపాక్టు అర్థం చేసుకోవాలి. అసలు యీ అమెండుమెంటు యెప్పుడు వచ్చింది.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :—19 ఫిబ్రవరి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మొట్టమొదట బిల్లు పెట్టినప్పుడు యిది లేదు. తరువాత యెప్పుడయితే యీ సవరణలు వచ్చాయని తమరు అనౌన్సు చేశారో అప్పుడు మాకు అమెండుమెంట్సు మూవుచేయడానికి టైము యిచ్చితీరాలి It cannot be discussed on the same day.

Mr. Deputy Speaker :—Same day on the same subject.

Sri Vavilala Gopalakrishnayya :—Same subject is there but not same levy. It is a different levy.

Sri C. V. K. Rao :—I have raised a point of order. It is very clear.

Mr. Deputy Speaker :—I think I clarified that point of his.

Sri C. V. K. Rao :—You have to give a ruling on that, Sir. We are discussing on the first reading of the Bill piloted by the hon. Chief Minister and in the middle the entire purport of the Bill has been changed by throwing amendments on that Bill. He has no right to do that thing. At best at the second reading time....

Mr. Deputy Speaker :—Which is that rule under which the hon. Member says he has no right ?

Sri C. V. K. Rao :—I am reading Rule 103-C "First reading.

(1) When a Bill is introduced, or on some subsequent occasion the member-in-charge may move that the Bill be read a first time.

Provided that no such motion shall be made before the expiry of seven days from the despatch to each member of a copy of the Bill with the Statement of Objects and Reasons, unless the Speaker, in exercise of his power to suspend this provision, allows the motion to be made.

(2) On the first reading of a Bill the principle of the Bill and its general provisions may be discussed; the detailed provisions shall not be discussed nor shall any amendment to the Bill be moved at this stage."

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :—డివియేషను యెక్కడవుందో చెప్పండి. యేదో ఒకటి తెచ్చి పారాగ్రాఫ్ ఆర్డరు అంటే యెట్లా? The hon. Member's point of order specially says that he has no amendment right.

Sri C. V. K. Rao :—Permit me to speak out my mind. I beg of you, Sir. The whole question is this : we are discussing on the Bill piloted by the hon Chief Minister and we are opposing the entire Bill itself Now the fundamental provision itself is changing He is giving notice as though we have got to discuss a fresh Bill My colleagues have already discussed the particular provisions of the Bill Now he has thrown certain amendments. The entire purport of the Bill has been changed and he is going to tax more on the people Can I permit that thing? I cannot permit that thing. The only thing open for the Cheif Minister is that he can come with a fresh Bill. The Chief Minister is so powerfull that he can do it. But he cannot put us to a risky position. We cannot permit him to violate the provisions that are there by which we have got to be guided. That is my objection, Sir. You have to kindly give a ruling on this. Let the hon. Speaker give a ruling that the Chief Minister may come with a fresh Bill. There is time for him. Nothing prevents him. Otherwise, he may come with another amendment tomorrow. My prayer is a very simple thing. Ask him to come with a fresh Bill, Sir. This way he cannot topple us.

Mr. Deputy Speaker :—The hon. Member's point of dispute is whether he has got a right to give amendment or not. The rule that he has read does not stop hism from that. Therefore the amendments sent by the Government are perfectly in order. Now that the other members feel that because the Government has come out with certain amendments they want time to give their amendments to it. That is all their contention. For that, if he feels that before the discussions are closed, he would like to give certain amendments I can give certain time, instead of giving one or two days.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— జనరలు డిస్కషను చేయడానికి అభ్యంతరం ఉండకపోవచ్చును గాని క్రొత్త క్రొత్త అమెండుమెంట్లు తెచ్చారు. 19వ తేది నాడు గవర్నరుగారి ఆమోదంతో ప్రవేశపెట్టడం జరిగింది. ఈ పరిస్థితులలో అమెండుమెంట్లును చదువుకుని ఆలోచించుకుని మాట్లాడడానికి అవకాశం యిచ్చే బాధ్యత అధికార పక్షానికి ఉన్నది. మా హక్కులను తమరు రక్షించాలి.

Mr. Deputy Speaker :—How much time should be given is to be considered.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—8 గంటలవరకు జనరలు డిస్కషను జరుగుతుంది కదా సవరణలను ఎప్పుడు చదువుకోవాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—యెంత టైము యివ్వాలంటారు ?

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—ఇప్పుడిప్పుడే అమెండుమెంట్సు గవర్నరుగారి ఆజ్ఞతో వచ్చినవి. మా హక్కులను తమరు రక్షించాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—మీకు సవరణలను మూవు చేసే హక్కు ఉన్నది. అవి యివ్వవచ్చు. The right to give amendment to amendment is there.

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి :—యేదయితే మొన్న డిస్కషనులో గౌరవ సభ్యులు చెప్పినారో దానికి అనుగుణ్యంగా........

శ్రీ జి. లచ్చన్న :—మూడు పైసలు ఉన్న దానిని 6 పైసలు చేయడము దానికి అనుగుణ్యంగా ఉన్నదంటారా ? సభానాయకులు చెప్పినది ఎట్లా ఉందంటే మహారాజాగారికి చెప్పుకుంటే మంచి రెండు తన్ను మన్నారనే సామెత తెలుసు తారు. అట్లాఉంది అనుగుణ్యంగా ఉంది అంటే వారు చెప్పేది ఒకటి చేస్తున్నది మరొకటి.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—అనుగుణ్యంగా ఏమీ లేదు.

Mr. Deputy Speaker :—I can think of giving some time to send the amendments. What time?

Sri Ch Rajeshwar Rao :—How many days ?

Mr. Deputy Speaker :—Not days; time.

శ్రీ టి నాగిరెడ్డి :—అధ్యక్షా, ఈ రోజున అమెండుమెంట్సు యివ్వడానికి టైము లేదు కదా ? ఇంపాజిబులు. యెక్కడ ఉంది టైము ? డిస్కషనులో ఉన్నాము. కాబట్టి అమెండుమెంట్సు యివ్వడానికి టైము లేదు. రేపటి నుంచి బడ్జెటు డిస్కషనులోకి పోతున్నాము కనుక బడ్జెటు సెషను మార్చి నెల 27 వ తేదీ వరకు అయిపోతుంది. వచ్చే సెషనులో దీనిని జాగ్రత్తగా పరిశీలన చేసి ప్రజాభిప్రాయం అందుతుంది కాబట్టి అప్పుడు తీసుకోవడానికి వీలుగా ఉంటుంది. దానివల్ల ప్రభుత్వానికి నష్టం యేముంది. ఈ డబ్బు ఇప్పుడే వచ్చినట్లు రాకపోతే యేదో మునుగుతుందన్నట్లు భయం యేమీ లేదు. దీనివల్ల యేమీ మునగదు. ఈ ప్రభుత్వం తేలుతుందనే నమ్మకం నాకేమీ లేదు. అది శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారికి తెలుసును. We can wait for six or three months, send it to the Select Committee with the amendments that the Government has already sent. Let the members of the House deal with this problem seriously. అది నా suggestion ఈ రోజున మాత్రం amendments తీసుకోడానికి వీలు లేదు.

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి :—అంత unreasonable గా మాట్లాడితే ఎట్లా ? క్లాజువారీగా రండి అనుమానాలు తీర్చుకోడానికి అవకాశము వుంటుంది. నాయ stress చేసే పాయింటును అందరము అర్థము చేసుకోడానికి వీలుగా వుంటుంది అని చెప్పాను.

శ్రీ టి. నాగిరెడ్డి :—అందుచేతనే time కావాలని అన్నాము.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఏమి time. వారి యిష్టము వచ్చినట్లు మాట్లాడుతామంటే నేను ఏమి చెప్పేది మాట్లాడడానికి వారికి హక్కు వుంది. నేను వద్దు అనను ఒక వేళ ప్రభుత్వము అన్యాయము చేస్తున్నదనే భావము వారికి వుంటే ఆ క్లాజు వచ్చినపుడు చెప్పవచ్చు ఎంత న్యాయము వున్నదో, ఎంత అన్యాయము వున్నదో గమనించవచ్చు సర్దుకోడానికి వీలుంటే సర్దుకోవచ్చు.

శ్రీ జి. లచ్చన :—ఇప్పుడు తెచ్చిన అమెండుమెంట్సు యొక్క impact ఏమిటో, వాటి effect ఏవిధంగా వుంటుందో, ఎవరికి ఏవిధమైన లాభము కల్గుతుందో ఆలోచించడానికి time వుండవద్దా? వారు గంటలకు అమెండు మెంట్సు ప్రవేశపెట్టి 8 గంటల లోపల అన్ని చర్చలు అయిపోవాలి అంటే అది reasonable argument అన్నమాట. Time కావాలి అంటే అది unreasonable అన్నమాట మీగు మాట్లాడడానికి హక్కు వుంది. మాట్లాడండి నేను రెండు చెవులు మూసుకుని కూర్చుంటాను. "అంటే ఇది ఎక్కడి డెమక్రసీ ఇదేమి అరణ్య రోదనా.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—జాగరీకి సంబంధించి అమెండుమెంటు ఎందుకు వచ్చినదో నేను అప్పుడే చెప్పాను కొత్తగా చెప్పడము కాదు. గౌరవ సభ్యులు కుణంగా అర్థము చేసుకొని "అయ్యా స్వంత బెల్లం తయారు చేసుకొని ఏ రు 500 ; రు 1000/-లకో అమ్ముకొంటే అటువంటి వారిపైన భారము లేకుండా చూడాలి అనేది తెలవిచ్చారు అంత తప్ప ఇవాళ తీసుకొని వచ్చిన అమెండు మెంటు కొత్తది కాదు అసలు జాగరీ విషయములో అమెండుమెంటు ఎందుకు తీసుకుని రావలసి వచ్చినది ? మనవి చేశాను మా అభిప్రాయం amending bill లో చెప్పబడినది. తరువాత కొన్ని అనుమానాలను కొందరు సభ్యులు వెలిబుచ్చారు.

శ్రీ అహమ్మదుహుస్సేన్ :—అధ్యక్షా, చేసినదే ఎక్కువ అయినది చెపితే ఇంకొక 6 పైసలు వేస్తున్నాము అంటే ఎట్లా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—జనరల్‌గా చెబితే ఎట్లా ? ఎందుకు వచ్చింది. కారణము ఏమిటనేది అర్థము చేసుకోవాలి.

శ్రీ టి. నాగిరెడ్డి :-క్రొత్త కారణాలు ఆలోచించుకోడానికి ప్రభుత్వానికి 4 రోజులు కావాలి. కాని వారిచ్చిన explanation వి మేము 4 నిమిషాలలో అర్థము చేసుకోవాలా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :— మాకు 4 రోజులు అవసరమని కాదు. గౌరవ సభ్యులతాతా చెప్పిన మీదట దాన్ని గురించి ఆలోచించవలసిన బాధ్యత వున్నదా లేదా ?

శ్రీ టి. నాగిరెడ్డి :—అందరూ 6 పైసలు చేయుమని చెప్పారన్నమాట.

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి :—దీనిలో లగుపులు, బిగుపులు అర్థము చేసుకోవాలి.

శ్రీ జి. లచ్చన్న :—దానికే time కావాలంటున్నాము.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :—time కావాలంటున్నారు.

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి :—రేపు కూడ తీసుకోమనండి. బడ్జెటుతో ఒక రోజు పోతుంది.

*( Mr. Speaker in the Chair )*

Sri T. Nagi Reddy :—Passing this Bill either today or tomorrow is not going to be of such an immensely important nature. It can as well be passed on 27th or 28th of the next month, Till then we can study the amendment, study the budget also properly, study the impact of this Bill on the budget as it is and then come to certain conclusions whether to oppose this Bill or probably snpport this ....

Sri K. Brahmananda Reddy :—This is one of the smallest Bill I have ever brought before a House so far as revenue is concerned.

Sri K. Ramanandham:—He can make it biggest after the budget is over, if he discusses on 27th or 28th as Mr. Nagi Reddy put it In any event he is not losing anything. During this year itself he will be able to collect it. Besides this he is .. ..

Sri K. Brahmananda Reddy :—I want to submit to Mr. Ramanadham through you Sir, that it is an impossible proposition because this Assembly or the Legislature is breaking away by the 27th of the next month. Now Sir, I make a proposal if you are prepared even after the general discussion to sit one evening. I do not want to interfere with the general discussion also. During our budget demands, if you are prepared to sit one evening in the first week of March, I am prepared, Sir. What more liberal proposal can I make ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, ఈ బిల్లులు సెలక్టు కమిటీకి refer చేద్దాము. అక్కడ చర్చ చేయబడినతరువాత ఎప్పుడు మనము discuss చేద్దామనేది ఆలోచించవచ్చు.

Mr. Speaker :—I agree with the suggestion of Mr. Ramanadham. It will be taken up on 27th March—morning.

Sri C. V. K. Rao :—Thank you, Sir. A great Speaker.

శ్రీ జి. లచ్చన్న :— మార్చి 27 వ తేదీకి ఒప్పుకొన్నాము పక్షానాయకులు అంగీకరిస్తే సెలక్టుకమిటీకి పంపిద్దాము. దానిలో లగుపులు, బిగుపులు ఆలోచించుకోడానికి వీలుంటుంది.

Mr. Speaker :—I don't think that is possible.

Sri K. Brahmananda Reddy :—One submission, I wish to make.

Mr. Speaker :—I will be giving time for receipt of amendments. I will announce tomorrow or day after, but general discussion will go on now on the Bill.

Sri K. Brahmananda Reddy :—That is all right. The point will be that this Bill, after being passed here and the Council, will have to go to the Central Government. Therefore, my submission to you is that instead of fixing 27th of March, in the first week of March you can have it. Some time in the evening you can fix in the first week of March so that we can get these things passed and send to the Government of India also.

Mr. Speaker :—If they have no objection we will have it after giving reasonable time. It may be first week or it may be in the second week of March. One evening if they are prepared to sit for four hours we can have it.

Smt. J. Eshwari Bai :—It should be on the 27th March only.

Mr. Speaker :—If they don't agree it will be taken up only on the 27th. But it is only a suggestion from the hon. Chief Minister. He is explaining his difficulties from the Government point of view. That is because it has to be approved by the President, it may be passed before 15th March.

Sri K. Brahmananda Reddy :—It may be fixed for 9th of March, Sir.

Sri C. V. K. Rao :—9th of March is not convenient. We have got prefixed programmes, Sir. Therefore, we never expected that such an eventuality will come into effect. You have said 27th of March, Sir. Now some how or other adjustment should be made.

Mr Speaker :—9th of March happens to be the second Saturday which is a holiday. If members are going to sit in the evening on the 9th March or in the morning of that day, it may be all right.

శ్రీ జి. లచన్న :—8, 9, 10, 11 హాలిడేస్ కనుక మేము ప్రోగ్రాం ఫిక్స్ చేసుకున్నాము.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—8 సాయంత్రం కాని, లేదా 12 సాయంత్రం గాని కూర్చుందాము.

Mr. Speaker :—12th evening–they have agreed.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—దీనిని సెలక్ట్ కమిటీకి పంపితే హాయిగా డిస్కస్ చేయడానికి వీలుంటుంది కనుక సెలక్ట్ కమిటీకి పంపండి. దీనిలో వున్న ఇంప్లికేషన్స్ అర్థం చేసుకోవాలి కదా.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అవసరం లేదండి. Within this time before 12th-if 4, 5 or 6 Opposition members come to us, certainly we

can discuss, Their point of view can be understood and their apprehensions can be removed. Everything can go on in time.

శ్రీ జి. లచ్చన్న :—చర్చకు తమరు ఒప్పుకొన్న తరువాత టెక్నికల్ అబ్జెక్షన్స్ మీద సభానాయకులు అబ్జెక్ట్ చేయడం అన్యాయం. నేను సభానాయకులను అభ్యర్థించేది ఏమిటంటే ఒక క్రమ పద్ధతిని చేయండి. అన్ని విషయాలు సాకల్యంగా చర్చించుకొంటే బాగుంటుది.

శ్రీ టి. నాగిరెడ్డి :—ఎట్లాగూ డిస్కషన్‌కు అంగీకరించారు. మేము అమెండ్‌మెంట్స్ ఇవ్వటానికి కొంత సమయం ఇచ్చారు. బడ్జెట్ సెషన్ కాబట్టి మనం మధ్యాన్నం కూర్చోవచ్చు. ఎక్స్‌పెన్స్ కాదు. కనుక దీనిని సెలక్టు కమిటీకి పంపి చర్చించడం వల్ల ప్రభుత్వానికి లాభం తప్ప మాకు ఎక్కువ లాభం లేదు, మీరు అది ఒప్పుకోకపోతే క్రిటిసిజం చేయటానికి ఎక్కువ అవకాశం ఇచ్చినట్లు కదా. కనుక మీరు సెలక్ట్ కమిటీకి పంపటానికి అంగీకరిస్తే ఒకటి రెండు రోజుల్లో సెలక్టు కమిటీలో ముగించి 28 ఈ బిల్లును తీసుకు రావచ్చు. It it not at all difficult-if all the members of the Select Committee agree, on the 27th it can be taken up.

శ్రీ కె. గోవిందరావు :—ప్రిసిడెంట్స్ కూడా వున్నాయి. అదే సెషన్‌లో సెలక్టు కమిటీకి పంపి రిపోర్టు వచ్చిన తరువాత వెంటనే బిల్లును పాస్ చేసిన సంఘటనలు వున్నాయి కాబట్టి ఆవిధంగా చేస్తే బాగుంటుంది.

శ్రీ కె. రామనాథం :— రైతుల మీద పడటం వారి ఉద్దేశం కాదని ముఖ్యమంత్రిగారు చెప్పారు. సెలక్ట్ కమిటీలో కూలంకషంగా చర్చిస్తే ఎవరికీ వ్యతిరేకాభిప్రాయం లేకుండా వుంటుంది. ఈ సెషన్‌లోనే పాస్ చేయవచ్చు కనుక దీనిని సెలక్ట్ కమిటీకి పంపిస్తే బాగుంటుంది.

Mr. Speaker :—According to the Rules, now we are in the First Reading stage. After the First Reading stage is over generally when we go to the Second Reading stage, then it is a question of referring to the Select Committee.

Sri K. Brahmananda Reddy :—After the general discussion, if the Government consider it necessary, then we can refer it to the Select Committee or straightaway go ahead with the Second Reading. This is not the stage when we can think of referring to the Select Committee.

శ్రీ జి. లచ్చన్న :— తమరు చెప్పింది వాస్తవమే. ఆ ప్రతిపాదనకు ముఖ్యమంత్రిగారు అంగీకరిస్తే ఈ రోజున ఫస్ట్ రీడింగ్ పూర్తిచేసుకొని సెలక్ట్ కమిటీకి పంపటానికి అభ్యంతరం వుండదు కదా.

Mr. Speaker :—Even on the 12th, if all of you think it is necessary to refer to the Select Committee you can refer to the Selec-Committee and meet 2 or 3 days after that. Now, we will consider after the First Reading is over. This not the proper time. I will now ask the members to resume general discussion.

శ్రీ టి నాగిరెడ్డి :— దీనిని మళ్ళీ ఎప్పుడు డిస్కస్ చేయాలి ?

Mr. Speaker :—Amendments will be received up to 1–30 p. m. on 1st March, 1968.

శ్రీ టి నాగిరెడ్డి : – 12 వ తేదీ డిస్కస్ చేయడానికి అవకాశం వుండదు కదా

Mr. Speaker :—But he must understand the House has got overall authority and is supreme in all these aspects. Once the House agrees, no convention, no tradition can come in the way of the House deciding an issue

Sri T. Nagi Reddy :—True, all the same I would suggest that after all unless there is some extraordinary situation under which we will have to change a particular procedure and the rule, we should not generally do it. I do not think there is an extraordinary situation which has arisen that unless this Bill is passed on the 12th or within this short time, there is going to be a crisis-ridden economy or a crisis-ridden Government in our State; there is no necessity to sit on the 12th; we can as well sit on the 27th after the Appropriation Bill is passed.

Mr. Speaker :—It is only after the House has agreed, I have also agreed. Now, there is no question of discussing the matter over and over again.

Sri T. Nagi Reddy :—Anyway, I would like to put in my voice of dissent here because unless it is an extraordinary situation we should not unnecessarily put in at the time of the discussion on the Budget. That is very improper and it would be very irregular.

Mr. Speaker :—There is no rule which prohibits consideration of Bills during Budget discussion. There has been a convention that during Budget session as far as possible, consideration of Bills should not be taken up by the House. There is no rule which prohibits consideration of the Bills during Budget session.

Sri T. Nagi Reddy :—I agree; let us also remember—has there been any single occasion when during the Budget a Bill has been discussed.

Mr. Speaker :—I am not aware of it, but my own view is that the House is supreme in all these respects.

Sri T. Nagi Reddy:—But what is the extraordinary situation on the basis of which the House wants a discussion of this Taxation Bill on the 12th itself. There must be some reason, some extraordinary situation, some kind of crisis-ridden economy to say that unless this is passed we will not be able to progress. Is the Chief Minister of the opinion that unless this is passed on the 12th, he will not be able to run this Government at all and the State will come to a vacuum stage?

Mr. Speaker :—What the rule says is this. On the days allotted under sub-rule (3) of Rule 155 for voting of demands for grants no other business shall be taken up until completion of budget business allotted for the day.

Sri T. Nagi Reddy :—That is true. Generally it is taken on a particular day and budget is discussed and if an extraordinary situtıon has arisen when we should sit extra time–sometimes we will sit the whole night when a serious situation or emergency arises – then of course there is reason to say that we should discuss and decide over an important matter. My contention is such a ser'ous situation has not arisen This bill is not of such a serious nature. Why should we here break the convention which has been in existence from the time this Assembly has come into existence Why should the convention be broken for a very ordinary Bill like this? It is an ordinary Bill. It is not a Bill of a serious nature. When it could be postponed very easily till 27th, I do not see why we should break the convention. If the opinion of the House and of the Speaker is otherwise, I can only say I do not see reason behind it.

Mr. Speaker :—The House has already taken a decision in the matter.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య.— ఇప్పుడు డేట్ ఫిక్స్ చేశామని తమరు చెప్పారు. ఫిక్స్ చేసినతరువాత మరో ఐటమ్ తీసుకోకూడదని దీనిలో వుంది మరి ఇప్పుడు ఎట్లా తీసుకోగల్గుతాము ? No other business shall be taken up until the completion of the Budget business allotted for the day.

Mr. Speaker :—Yes, that is so.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఆ ప్రకారంగావుంది దీనిలో. యిప్పుడు rula 155 లో

The "budget shall be dealt within two stages. "In 155 (3) it is mentioned "Five days shall be allotted for the general discussion of the Budget and 20 days for the voting of demands for grants."

Mr. Speaker :—20 days have been allotted for demands and 5 days for general discussion No other business will be taken up on *those days till the business allotted for the day is completed.*

అంటుకే ఆరోజువరకు మనం alloted business అంటె budget business అయిపోయేవరకు మనం వేరే business తీసుకోకూడదు.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య :— యిందులో యింకొకటి mention చేశారు.

Sri K. Brahmananda Reddy :—Does it also mean, Sir, that no other motion like the motions under Rules 74 etc. should be taken up till the budget discussion of that day is over.

Sri Vavilala Gopalakrishnayya :—Let the Chief Minister read this : " provided that nothing in this rule shall be deemed to prohibit the asking and answering of questions during the time allowed under rule 45,"

Sri K. Brahmanada Reddy :—Question hour is there. Beyond question hour there should not be any other hour except budget hour.

శ్రీ జి. లచ్చన్న :—యీ Zero hour ఎప్పుడూ వుంటుంది. అది

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : —Zero hour ఎలాగూ వుంటుంది. దాని సంగతి వేరు.

Mr. Speaker :— This is only a question of taking into consideration the convenience of the members of the House. Now under the rule there is no *prohibition* or *objection* for taking up any other business after the budget business allotted for the day is completed. If that business is completed certainly any other busidess can be taken up. Apart from that one day is allotted for each Demand; 20 days are allotted for Demands, i. e., for Demands which you considered necessary for the purpose of discussion, i. e., 5 hours excluding question hour are allotted for discussion on each Demand It is only in the evening the House has agreed to sit – not during the time allotted for consideration of any Demad. This is again a separate thing altogether. We are not taking up any other business during the time allotted for the consideration of the Budget Demand. Only, on a particular day we are sitting after the budget business is over; there will be half-an-hour or one hour discussion.

శ్రీ ఎ. మాధవరావు : —అధ్యక్షా-ఒక వేళ అది పూర్తి కాకుండా session Extend అవవలసివస్తె ఏమి అవుతుంది ?

Mr. Speaker :—After that work is over, if the House agrees to sit in the evening then of course we can sit. Whenever this House sat for more than 5 hours, it was only with the unanimous consent of the House we were meeting in the evening. Otherwise, even if one member objects, I am not prepared to work extra ; it is only when the whole House agrees–then only we sit.

శ్రీ కె. గోవిందరావు :—అధ్యక్షా—నా request యిది. We leave it to yonr good sense గాని Composite Madras State లో ఆ తరువాత వచ్చిన history చూసుకుంటె budget పై discussion జరుగునప్పుడు bills వేసుకొని వచ్చి discuss చేయడం జరుగలేదు. ఏదైనా Services matter వుంటె ఆ aspect వేరు అందుచేత 27 వ తేదిన తీసుకుంటె చాలా మంచిది.

Mr. Speaker :—Not my good sense. It is only with the good sense of the House. The House has already taken a decision ; it has agreed. There is no question of reopening that matter. If you had not agreed I do not know what my ruling would have been. I said if the House agrees I have no objection for the 12th. It is only when the House agreed that I said "12th" After the House has agreed, I don't want to revise my decision.

శ్రీ కె. గోవిందరావు :— యీ House agree కావడం ఏమిటి ?

శ్రీ టి. నాగిరెడ్డి :—అధ్యక్షా, convention వుందన్న కారణంచేత నేను మాత్రం 12 వ తేదిన వుండకూడదంటున్నాను. Service nature of bill అయితే probably agree కావడానికి అభ్యంతరం ఏమీ వుండదనుకోండి. ఇది అనవసరమని యిప్పటికీ నాకుఅనిపిస్తోంది. Convention ను break చేయడంపంచిది కాదు. That is why I said I dissent over the decision. But I agree to the implementation of it because as you said, if the House has agreed then I have no other way except to agree.

Mr. Speaker :—Now, amendments will be received upto 1-30 p. m. on 1-3-1968.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా—పోనివ్వండి. మళ్లీ యిది Canartion కాకూడదు. ఆవిధంగా చెప్పండి. Convention క్రింద మాత్రం యిది రాకూడదు.

Mr. Speaker :—I won't say it will be a convention for the future. Again if another situation arises it is for the House to decide.

Sri K. Govinda Rao :—In the beginning itself we were not prepared to break the convention.

Mr. Speaker :—If they had said they were not agreeable, I do not know what I would have said.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఆదివారం నాడు ఒకసారి పెట్టితే తమరు ruling ఇచ్చారు.

Mr. Speaker :—I am sorry, Mr. Gopalakrishnayya.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, యీ House లో ఎక్కడ agree అయ్యాం. మేము మాత్రం దీనికి 'yes' అనలేదు. Our conversation is going on.

Mr. Sepeaker :—It is only after I announced the date and hour for receipt of amendments that Mr. Nagi Reddy got up and said "There has been a convention; as far as I know it has never been violated; it is better not to violate" and he went on objecting. That is all. Now, the matter is over. I do not want to allow any further discussion on this matter.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, యిదివరకే మనం చర్చించినట్లుగా యీ సేల్సుటేక్సు బిల్లు చాలా పెద్ద సమస్యగా మనం చూస్తున్నాము. మన రాష్ట్రి ఆదాయము క్రమక్రమంగా అభివృద్ధి చెందడానికి గాను తగు వనరులు సేకరించుకునే నిమిత్తం ఎప్పుడో వెనుకటి మద్రాసు రాష్ట్రంలో ఉన్న ఈ సేల్సుటేక్సుకు క్రమక్రమంగా రాష్ట్రి వ్యాపితంగా చట్టబద్ధం చేసి అమలులో పెట్టి దీనిని ఒక ముఖ్య ఆదాయవనరుగా తయారు చేసుకుంటున్న సంగతి మీకందరకు తెలుసును. నా వైఖరి యీ విషయంపై మనవి చేయాలి. యీ సేల్సుటేక్సు అనేది సాధారణంగా వర్తకులపైనే పడుతుందనీ ప్రజలపైన పడే పన్నుకాదనీ యిది ప్రజలు చెల్లించే పన్ను క్రింద రాదనే ధోరణిలో ప్రచారం చేయడం జరుగుతున్నది. గాని యీ సేల్సుటేక్సు అనేది ప్రజలవద్ద నుండి వర్తకులు ధర పొరపాటుగా వసూలు చేసి ప్రభుత్వానికి చెల్లించడం జరుగుతుంది. దాని పేరే 'Sales tax' అని మనం గమనించాలి. ఒక కోటి రూపాయలు turn over ఉన్నవారు కూడా వారిదగ్గర వస్తువులుకొనేవారినుండి యీ sales tax వసూలు చేస్తారు. అందుచేత యీ sales tax సాధారణంగా ప్రజలపైపడే పన్ను. అయితే బిల్లులోని సాధకబాధకాలను గురించి యీ శాసనసభ చాలా బాధ్యతతో ఆలోచించవలసిన విషయము. అయితే ఏయే వస్తువులు ప్రజలు తమ నిత్య జీవితంలో వాడుతూ వుంటారో అటువంటి వస్తువులపైనే యీ సేల్సు టేక్సు వేస్తే ఎక్కువ డబ్బు సంపాదించవచ్చుననే ఉద్దేశ్యంతో ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. యీ విధానంవలన ఎక్కువగా బీద ప్రజలు ధరలు పెరిగి చాలా యిబ్బందులకు గురవుతున్నారనే సంగతి వేరే చెప్పవలసిన పనిలేదు. వారి ఆదాయాలు చాలా స్వల్పంకావడంచేత వారికి లేనిపోని యిబ్బందులు కలుగుననే విషయం కూడా ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవడం జరగడంలేదు. ప్రజలునిత్యం వాడేవస్తువులను యీ tax నుంచి మినహాయించాలని నేను మనవిచేస్తున్నాను. అధ్యక్షా! ఈ Turn over విషయము వచ్చినప్పుడు ఇదివరకు రూ. 7,500–10 వేలు Turn over ఉన్నవాళ్ళపైన ఆ పైవాళ్లపైన కొంతపన్ను అనుకొన్నాము కాని ఈసందర్భములో ప్రభుత్వముదృష్టికి ఇంకోవిషయము తీసుకు రాదల్చుకొన్నాను. ఈ Turn over అనేది, 57,58 లో Integrated Sales Tax Act పెట్టినప్పుడు ఈ Turn over విషయము ఒకసారి గమనిస్తే దేశములో వస్తున్న ద్రవ్యోల్బణము లేక ఈ inflation ఫలితం మనఉద్యోగుల జీతాలు పెంచవలసిన అవసరము ఆ జీతాలు పెరగటమువలన వస్తువులధరలు పెరగటం ఇట్లా ఈ cycle అనేది జరుగుతునే ఉంది. ఆర్థిక పరిస్థితి తెలిసిన అందరూ దీనిని గమనిస్తున్నారు. ఈవిధంగా వస్తువులు పెరుగుతున్నాయి గాని, అంకెలు పెరుగుతున్నాయిగాని, అసలు వస్తువులయొక్క circulation ఎక్కువకావటము లేదు. కాబట్టి 10 వేలు Turn over పెట్టాముగదా! ఆ పదివేలు Turn over ధరలు ఎక్కువకావడము 10, 15, 18 వేలు కావచ్చు. దీనిని ఏ ఆర్థిక శాస్త్రవేత్త కూడా కాదన జాలడు. కాబట్టి కేవలం అనాడు పెట్టిన 10 వేల Turn over అంటే దానిని వ్యాపారస్థుడిమీద లెక్కవేస్తే, సంవత్సరానికి 10 వేల Turn over క్రింద

ఏ వ్యాపారస్థులు వస్తారన్నది లెక్కవేస్తే — సంవత్సరానికి 10 వేలు Turn over అనగా, నెలకు 8 వందలు, 9 వందలు అమ్మకము చేసే వ్యాపారస్థుడు దానిని రోజుకి లెక్కవేస్తే రోజుకి రూ. 24, 25 లు అమ్మేవారుకూడా ఈ Sales tax క్రిందకు వస్తారన్నమాట. రోజుకి రూ. 25 లు సరుకు అమ్మేవారు ఎన్ని రూపాయలు సంపాయిస్తాడు. రూ. 1, రూ. 2 సంపాదిస్తాడని ఆలోచించవచ్చు. అందుచేత రూ. 1½ లు సంపాదించే వ్యాపారస్తుడిమీద — దినసరి ఆదాయము సంపాదించే వ్యాపారస్థునిమీద కూడా ఈ Sales Tax రావటము అంటే చాలాదురదృష్టము. దీనిలో అనేక సాధక బాధకాలు ఉన్నాయి చట్టానికి సంబధించి అనేక ఇరుకాట పరిస్థితులు ఉన్నాయి. ఇబ్బందులు ఉన్నాయి. లెక్కలు maintain చెయటం కష్టము అవుతుంది. ఈ పరిస్థితులన్నీ చూచినట్లయితే, సాధారణవ్యాపారస్థుడు, ఎన్నోనష్టాలు పడాలి. ఇదివరకు Sales Tax Amendment Integrated Act 57లో pass అయినప్పుడు—అప్పుడు మనం అనుకొన్నాము. 6 వేలు, 7 వేలు Turn over ఉన్నవాడు—అదేమోస్తరుగా 10వేల turn over కి వచ్చిఉన్నది మరచిపోరాదు. కాబట్టి ఈ inflationary process జరుగుతున్నప్పుడు దేశం లో ని అన్ని రంగాలను దృష్టిలో పెట్టుకొన్నప్పుడు Sales Tax గురించికూడా చూచినప్పుడు కేవలం డబ్బు రాబట్టాలని చూడటమే గాని నిజంగా ఏ category కి సంబంధించిన వ్యాపారస్థులు దీని క్రిందకు వస్తారన్నది గమనించక పోయినట్లయితే, ఏమీ ప్రయోజనంలేదు. కాబట్టి ఈ 10 వేల turn over కనీసం 15 వేలు turn over చేయటం కనీస న్యాయం అని మనవి చేస్తున్నాను. 15 వేలు turn over పెట్టితే, దానిలో పెద్దగా మార్పేమీ ఉండదు. రూ. 7,500 వ్యాపారం చేసే వాళ్ళు అంతా కూడా Register చేయించుకోవాలని చెప్పాం. ఇప్పుడు దాన్ని తప్పకుండా పెంచాలి. 15 వేలు turn over limit పెట్టాలి. 10 వేలు turn over వ్యాపారం చేసే వాళ్ళంతా కూడా Register చేయించుకోవాలనే, condition పెట్టినట్లయితే, వ్యాపారస్థుడుకి కొంచం సౌకర్యం కలుగుతుంది. కొంత వ్యాపారస్థుడికి సులువు అవుతుందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా ! తర్వాత, వస్తువుల విషయంవచ్చి నప్పుడు ఇందులో చాలా సాధక బాధకాలు ఉన్నాయి. ఈ వ్యాపారంలో చాలా విషయాలు ప్రభుత్వోద్యోగులకు తెలుసు. ప్రభుత్వం దగ్గర చాలా Record ఉంది. అనుభవం ఉంది. ఈ లెక్కలు చూసేటప్పుడు దీన్ని finalise చేసేది ఎవరో ఏ పద్ధతిలో చేయాలన్న విషయం వచ్చినప్పుడు కొన్ని చిక్కులు కలుగుతున్నాయి ఈ Account maintain చేయటం Acconnt యొక్క final settlement అనేది వ్యాపారస్థులకు సరిగా తెలియదు. 10 వేలు turn over చేసే మామూలు వ్యాపారస్థుడు ప్రతి రోజు తీసుకోవే వస్తువులు ఎన్ని సరుకులు కొంటున్నాడు దానిని Register maintain చేయటం ఆ Register ఆధారంగా ఎన్ని సరుకులు అమ్ముతున్నాడు, ఏ సరుకులు అమ్ముతున్నాడు అనేటటువంటి వివరాలుకూడా చూడబంపల్లి,

Final Account Settlement కాకపోవటం దాని వల్ల చాలా ఇబ్బందులకు గురికావలసి వస్తోంది. అందుచేత ఇది వరకు ఉన్న పద్ధతులలో కాక, ఇంకొ క్రొత్త పద్ధతిలో చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. డబ్బు ఎలా గొస్తుందని ఆలోచించటంకాదు, డబ్బు సంపాదించాలంటే, ఏవో ఇబ్బందులకు గురిచేసి, సంపాదించవచ్చు. ఒక సరసమైన పద్ధతిలో. న్యాయమైన పద్ధతిలో వాళ్ళకి కూడా సౌకర్యం కలుగజేసినట్లయితే, వ్యాపారంకూడా సులభంగా జరుగుతుంది. భయంలేకుండా వారంతా వ్యాపారంలో పాల్గొంటారు. లెక్కలు ఎక్కడికి పోవు కాబట్టి మనం డబ్బు సంపాదించవచ్చు. కాబట్టి ఈ final Settlement of Account ఇంకా సులువుచేసి, న్యాయబద్ధంగా చేయాలని మనవిచేస్తున్నాను. ఇక Single point tax, double point tax, multiple tax పద్ధతులు ఉన్నాయి. ఆచరణలో ఏమిచేస్తున్నారో నాకు తెలియదు. ఆచరణలో నాకు తెలిసినంతవరకు ప్రతిదానికి వేరే registration చేసుకోవాలనే పద్ధతి సాగుతోంది. single point tax కి కూడా లెక్కలు maintain చేయాలి. లేకపోతే వాటికోసం వేరే registration చేయించుకోవాలి. double point tax multiple tax. కి వేరే చేయించుకోవాలి. ఇన్ని పద్ధతుల, multiplications వల్ల అసలు విషయం తెలియక వర్తకులు చాలా ఇబ్బందులకు గురిఅవుతున్నారు. కాబట్టి ఇవన్ని లేకుండా, అన్నింటిని కలిపి ఒకే పద్ధతి registration చేస్తే సరిపోతుందని అంటే బాగుంటుంది. ప్రభుత్వం దీన్ని గమనించి —ఇదివరకు దీన్ని ఆచరణలో పెట్టకపోయినట్లయితే,—ఇదివరకు recommendations లో ఇది ఉన్న దనే నా నమ్మకం.—అది అమల్లో లేకపోయినట్లయితే వెంటనే అమల్లో పెట్టాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. తర్వాత ఈ చిన్న చిన్న dealers విషయమై ఇదివరకే మనవిచేశాను. వాళ్లయొక్క Account చూసేటప్పుడు చాలా ఇబ్బందులు వస్తున్నాయి. వాళ్ల account చూసేటప్పుడు కొన్ని కొన్ని Excise duties కి సంబంధించిన సరుకుల యొక్క చలామణి ఉంది. Excise duties పడుతున్న సరుకులు ఏమిటి? అవికూడా ఈ మొత్తం లెక్కల్లో వస్తున్నాయి. వాటిని మినహాయించి మరల ఈ sales tax లెక్కలు తయారు చేయాలి. sales tax Act implementation చేయటంలో ఆచరణలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. కొన్ని వస్తువులపైన Excise duties పడుతోందిగదా! గనుక వాటిని మినహాయించి, మిగతా సరుకులపైన calculate చేసినట్లయితే, ఆ వ్యాపారస్థుడికి లాభం అవుతుంది. అది లెక్కపెట్టకుండా, గ్రుడ్డిగా నీదగ్గర ఇంత turn over అయింది. ఇంత సరుకు వచ్చింది, single point, multiple point, Excise duty కి గురిఅయినవి, కానివి మొత్తం అంతా కలిపి గుండుగుత్తగా చేసి-ఆ confusion లో ఏదో ఒక మొత్తం తీసుకొంటారు గాని, గజిబిజిగా ఇంత పన్నుఅని ఎక్కువగాచేసే ప్రమాదం ఉందిగనుక, ఆ ఇబ్బందులనుంచి వ్యాపారస్థులను రక్షించే హక్కు ఈ చట్టంలో కల్పించాలని, ఆవిధంగా న్యాయం జరిగేటట్లు ఈ చట్టం రూపొందించాలని మనవిచేస్తున్నాను. sales tax వంటిది కూడా ఒక్కొక్కసారి ఈ లెక్కల్లో వస్తోంది. అందుచేత ఇవన్నీకూడా తీసివేయవలసిన అవసరం ఉంది. ఎక్కడ అయినా confused లెక్కలు ఉంటే,—అవి

ఆ వ్యాపారస్థుడికి లెక్కలు తయారుచేయటం తెలియకపోవటం వల్లగాని,—ఈ 10 వేల turn over దానిని సంబంధించిన సాధక బాధకాలు తెలియక పోవటం వల్ల —ఆ షావుకారు లెక్కలు సరిగా వ్రాయకపోయినా, కొనుగోలు వస్తువుల వివరాలు వ్రాసి, ప్రతిదినం అమ్మకం వ్రాయకపోతే,—ఒకేసారి వచ్చి పట్టుకొని best of judgment పద్ధతిమీద వేస్తున్నారు. best of judgment clause కొన్ని సందర్భాలలో ఉండటం అవసరమే కాని దాన్ని చాలా న్యాయంగా వ్యాపారస్థులకు ఇబ్బందిరాకుండా, ప్రభుత్వ ఆదాయానికి నష్టం రాకుండా,— Arbitrary గాకుండా, కొంతవరకు వ్యాపారస్తుడికి లాభం అయినా ఫరవాలేదు గాని,-పరిస్థితులు చక్కగా ఆలోచించి, సౌమ్యమైన ఒక నిర్ణయానికి వచ్చేట్లు best of judgment ఉండాలిగాని—అదేసాకులో షావుకార్లమీద దాడిచేసి, records cease చేసి, ఇష్టంవచ్చిన విధంగా tax వేసే విధంగా—sales tax administration జరుగుతోంది. ఆ పద్ధతిని ప్రభుత్వం సవరించి, ఆచరణలో వస్తే ఇబ్బందులను కూడా తొలగించి, చిక్కులు లేకుండా చేయాలని మనవిచేస్తున్నాను. తర్వాత Appeal చేసుకొనే అవకాశం ఉంది. Appeal చేసుకొన్నప్పుడు disposals speedy గా జరగటంలేదు. అసలు ఈ Appellateauthorities Sales Tax చట్టం వరకే—ఆ పరిమితిలో ఆలోచిస్తారేగాని, Judicial Training లేకపోవటం వలన చాలా delays జరుగుతున్నాయని మనవి చేస్తున్నాను. ఒక్కొకసారి సంవత్సరాల తరబడి cases pending లో ఉండటంవలన ఆ case ఏమి కావాలి, అతను ఎక్కడ ఉండాలి, త్రిశంకు స్వర్గంలో ఉండాలా? పన్నులు కట్టాలా? వద్దా? కట్టిన పన్నుకి ఏమయినా విలువ ఉంటుందా? ఒక వేళ్ళ పన్ను కట్టినా, ఇంకోటి వేసే వీలు ఉందా? అసలు తాను ఎంతకు assess చేయబడ్డాడో ఆ పన్ను కట్టితేగాని appeal చేసుకొనే అవకాశం లేదు, ఈ షరతుకూడా న్యాయశాస్త్రంలో చూచినట్టయితే, కొంచం కటువుగా ఉంది. ఇది ఖచ్చితంగా ఒక పన్నుల శాస్త్రంగా తయారు చేశారేగాని, న్యాయ శాస్త్రంగా మాత్రం కనబడటం లేదు. కాబట్టి ఏది అయితే disputed account క్రింద ఉందో, assessment ఉందో, దానిని కట్టే షరతుగా పెట్టి అది చేర్పిస్తేనే నీవు appeal చేసుకోవాలని ఉంది. లేకపోతే లేదు. కాబట్టి ఆ షరతును తీసివేసి, appeal చేసుకొనే అవకాశం, Stay order ఇచ్చే అవకాశం కూడా కలుగజేయాలి. ఆచరణలో ఇటువంటి ఇబ్బందులెన్నో వస్తున్నాయి గనుక వీటిని ఆలోచించి తొలగించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ఈ బిల్లులో మనం ఇచ్చిన ఈ Amendment clause చూచినట్లయితే ఒకచోట ప్రభుత్వం డబ్బు దాఖలుచేసి అన్యాయంగా, అక్రమంగావసూలు చేసిన డబ్బుకూడా ప్రభుత్వ ఖజానాలో పెట్టుకొనేట్టు ప్రభుత్వంవారే సవరణ జారీ చేశారు, In addition to any tax for which he may be liable, a penalty of an amount not exceeding two thousand rupees, or double the amo-

unt of tax which would have been payable had there been no such failure, whichever is less; and in addition, in the case of contravention refered to in clause (a), any sum so collected shall be forfeited to the State Government '. అని అన్నారు. అని ఈ amendment suggest చేశారు. కాని, నాకు తెలిసినంతవరకు, ఇదివరకు కొన్ని కేసులలో హైదరాబాదులో, ఈ రాష్ట్రంలో ఇటువంటివి ఉన్నాయి Illegal గా collect చేసినటువంటి amount ను ప్రభుత్వానికి దాఖలు పరచాలనేటువంటి పద్ధతిలో కూడా సవరణ కోరడం కూడా constitutional గా illegal అవుతుంది. కాబట్టి అది invalid అవుతుంది అనేటువంటి విషయం స్పష్టంగా ఉన్నది వాళ్లు collect చేసింది illegal అయినప్పుడు, illegal గా collect చేసినటువంటి amount ను ప్రభుత్వము జమకట్టాలని, జమకట్టడాన్ని legalie చేయడం, ఇది void అవుతుంది అనే విషయాన్ని గమనించాలని కోరుతున్నాను. కాబట్టి ఈ సమస్యపైన ఇదివరకు సభ్యులు చాలామంది మొదట చర్చలలో మనవిచేసిన విషయాన్ని ఇప్పుడు ముఖ్యమంత్రిగారేమో మేము తెచ్చిన సవరణలో ఆ విషయాన్ని చూపిస్తున్నాము అని చెప్పినారు, కాని వారి సవరణను చదవడానికి గాని, వినడానికి గాని అవకాశం దొరకలేదు. ముఖ్యంగా బెల్లం విషయం వచ్చింది. ఇప్పుడు ఎన్ని సవరణలు పెట్టినా, బెల్లం వ్యాపారస్తులు అనే సమస్య వచ్చినప్పుడు మనకు ఉన్నటువంటి dealer అనే definition వచ్చినప్పుడు, manufacture గా ఉంటాడు రైతు. రైతు తన చెరుకును పానకం తీసి బెల్లం చేస్తాడు సర్వసాధారణంగా 99 percent యీ Commission Agent ద్వారా అమ్ముతున్నారు కదా అటువంటప్పుడు, మీరు Commission Agent యొక్క వ్యాపారానికి సంబంధించిన legal point ఒకటి వచ్చింది. కాబట్టి ఆ దృక్పథంతో ఒక సవరణ ప్రతిపాదించినప్పుడు manufacturer గా ఒక రైతు తాను అమ్ముకొనే బెల్లం పైన కట్టవలసి వస్తుంది అనే భయం స్పష్టంగా కన్పడుతుంది. ఆ పరిస్థితి రాదని ముఖ్యమంత్రి గారు స్పష్టంగా చెప్పారు. రాకుండా చేస్తాము instructions ఇస్తామని చెప్పారు. బహుశ వారు తెచ్చిన సవరణ కూడా legal గా అలాంటి భయము లేకుండా ఉన్నదని చెప్పుతున్నారు. అది పరిశీలన చేయవలసియుంటుంది. నేను చూడలేదు. కాని ఈనాడు ఏమిటంటె మీరు dealer పైన లేక Commission Agent పైన ఈ tax వేసుకొంటే మాకు అభ్యంతరంలేదు. ఆ తరువాత first purchaser పైన tax వేసుకొంటె కూడా అభ్యంతరం లేదు. కాని manufacturer గా రైతు dealer క్రింద వచ్చినట్లయితే, ఆ Clause 3(b) క్రింద వచ్చినట్లయితే. ఆ కారణంగా అతనిని tax క్రింద లాగుతారని. Act కు ఆచరణలో పెట్టేటప్పుడు వేలాది రైతులను ఇందులోకి లాగినట్లయితే చాలా ఇబ్బంది వస్తుంది. అసలు వ్యవసాయోత్పత్తి పైన దెబ్బపడుతుంది. అంతే కాకుండా రైతులు లెక్కలు maintain చేయడం అందులోను 1988 నుంచి లెక్కలు maintain చేయడం అసంభవమైన విషయము రైతు వ్యాపారి కాదు. ఎంతసేపూ ఆకాశానికి భూమికి చూస్తూ కూర్చోవలసిన వాడే రైతులు. లెక్కలు వేసుకొంటూ కూర్చొనేవారు కాదు. ఆ

పరిస్థితులలో ఇటువంటి షరతు సవరణలో తెచ్చినట్లయితే రైతులకు చాలా అన్యాయము కలుగుతుంది, చాలా ఇబ్బంది కలుగుతుంది. ఇప్పుడు ఇదివరకు ఇచ్చిన amendment లో స్పష్టంగా లేదు క్రొత్త amendment ఏ విధంగా ఉన్నదో తెలియదు. తరువాత clause by clause వచ్చినప్పుడు, దానిని చర్చించి సవరించుకోవలసిన అవసరం ఉన్నది. అంతే కాకుండా 1963 నుండి అని పెట్టినప్పుడు మేము ఇదివరకు చేసిన Collection ను మరి validate చేసుకోవలె నని అన్నారు, దాన్ని గురించి కూడా మాకు అభ్యంతరంలేదు. మీరు ఇది వరకు ఈ Commission Agent నుంచి ఎంత డబ్బు వసూలు చేసుకొన్నారో అది High Court dicision వల్ల illegal అయిపోయింది అనే భయముతోటి సవరణ తీసుకొనివచ్చి validate చేస్తామని అనుకొంటే మాకు అభ్యంతరములేదు. కాని మాకు 1963 నుంచి పెట్టడం వల్ల అందరు రైతులు 1963 నుంచి లెక్కలు కట్టవలసిన అవసరం ఏర్పడుతుంది. ఆ భారము నుంచి రైతాంగాన్ని తప్పించాలని నేను స్పష్టంగా మనవి చేస్తున్నాను. అలాంటి సవరణ ఉన్నట్లయితే తప్పకుండా అది మార్చవలసిందే. ఈ అభిప్రాయాన్ని మీరు దృష్టిలో పెట్టుకొనవలెనని మనవి చేస్తున్నాను. ఈ పద్ధతిలో sales tax అనేటటువంటి అవకాశాన్ని తీసుకొని ప్రభుత్వము అప్పుడప్పుడు సవరణలు అని చెప్పుతూ, 3 పైసలు ఉన్న పన్నును 6 పైసలు చేయడం, లేకపోతే కొన్ని వస్తువులకు ఎక్కువ taxes వేసేటటువంటి పద్ధతిలో ఆలోచించడం. ఈ sales tax వల్ల ఇంకా ఎక్కువ డబ్బు సంపాదిస్తాము అని ఆలోచించడం మాత్రం ఇది ఒక comprehensive ఆలోచనగా ఉండదుగాని కేవలం డబ్బు, డబ్బు అనే ఆలోచనగానే పోతున్నది. దేనికైనా కొన్ని పరిమితులు ఉంటాయి. Sales tax అనేది essential గా 99 percent సాధారణ ప్రజలపైన అదే విధంగా వేస్తున్నారు. పెద్ద పెద్ద వస్తువులపైన, విలాస వస్తువులపైన పన్నులు వేస్తే వద్దు అనడంలేదు. కాని వచ్చే ఆదాయము అంతా విలాస వస్తువులపైననే కాదు. పెద్ద వ్యాపారస్తుల మీద వేయాలి అంటారు, 2 లక్షలు, 3 లక్షలు turn over చేసే వారి వద్దనుంచి ఎక్కువగా వస్తుందని అంటారు. కాని అది పెద్ద వ్యాపారస్థులు తమ జేబునుండి ఇవ్వడంలేదు. పెద్ద వ్యాపారస్తుల నుండి income tax రావచ్చు. కాని ఇక్కడ వచ్చేటప్పటికి, కొనుగోలుదారుపైన, సామాన్య ప్రజానీకం, గుమాస్తాలు, ఉపాధ్యాయులు, రైతులు వీళ్ళందరు బజారుకుపోయి కొనేటటువంటి ప్రతివస్తువుపైన పడుతూ ఉన్నది కాబట్టి ఎంత పెద్ద వ్యాపారస్తులు మీకు ఎన్ని లక్షలు ఇచ్చిన, అంత మాత్రాన సంతృప్తి పడడానికి వీలులేదు పెద్ద వ్యాపారస్తులైన, చిన్న వ్యాపారస్తులైన, అసలు వచ్చే సరుకు ఎన్ని చేతులు మారినప్పటికినీ, market లో వచ్చే కొనుగోలుదారు మీదే ఆ పన్ను భారము అంతా పడుతుంది, కనుక నూటికి నూరు పాళ్ళు సాధారణ ప్రజలపైన ఈ పన్ను అంతా పడుతుంది. దీనికి ఒక brake వేయకపోయి నట్లయితే, సాధారణ ప్రజానీకానికి చాలా దెబ్బ తగులుతుంది. ఈ విధంగా tax enhance చేసి ఇంకా 4 కోట్లు సంపాదిస్తాము అని ఆలోచించే పద్ధతి సరి అయినది కాదు, మనకు పన్నులు వేయడానికి అవకాశాలు ఉన్నాయి. ఏ పరిస్థితు

అలో కూడా ప్రభుత్వానికి అటువంటి ఉపయుక్తమైన కార్యక్రమాలు చేపడతాము అనేటటువంటి చిత్తశుద్ధి కలిగితే సలహాలు ఇవ్వడానికి అభ్యంతరం లేదు. ఇచ్చినాము కూడా, అనేక సందర్భాలలో, Land revenue విషయంలో, ఇంకా 4.5 కోట్లు పన్ను పెంచుకోవచ్చు, నాగిరెడ్డిగారు, నేను, లచ్చన్నగారు report లో ఇచ్చినాము, చర్చించినాము, ప్రభుత్వానికి సలహాలు ఇచ్చినాము, కాని ఎక్కడైతే పన్ను పైవర్గము వారిపైన పడుతుందో, భూస్వాములపైన పడుతుందో, పెట్టుబడిదార్లపైన పడుతుందో, అక్కడ ప్రభుత్వము పచ్చిమిరపకాయి తినినట్లు అయిపోయి, మౌనము వహించి ఆ సమస్యను దాటవేసి, అది కాదని తప్పించుకొంటుంది ఎంతసేపటికి. ఈ sales tax వేస్తాము అని, ఇంకొక 2 నయాపైసలు పెంచితే, ఇంకొక 4 కోట్లు ఎక్కువ వస్తుంది. మాకు ఏమీ ఇబ్బంది లేదు అనే విధంగా అంత eassy గా, చౌకగా ఆలోచించడం మంచిది కాదు. ఈ sales tax ఏమాత్రం enhance చేసిన, ఇది ప్రజలపైన భారము వేయడం తప్ప మరేమీ కాదు అని చెప్పవలసిన అవసరం ఉన్నది. ఈ పన్నుల ఎగవేత విషయాన్ని కూడా గమనించాలి. అనేక Enquiry Committees reports ఇస్తున్నాయి. మీరు 40 కోట్లు సంపాదిస్తూ ఉంటె, 40 కోట్లు ఎగవేస్తున్నారు. ఈ చట్టముద్వారా బ్రహ్మాండమైన ఎగవేత జరుగుతున్నది. దానిని pluck చేస్తున్నారు. ఈ డబ్బు ఎగవేత పద్ధతిని ఎందుకు మీరు control చేయడం లేదు. ఈ sales tax operators ను చూస్తే, ప్రతి షావుకారు, ప్రతి వ్యాపారస్థుడు ప్రతి సంవత్సరము కొన్ని వందల రూపాయలు, ఆయన దుకాణాన్ని బట్టి, ఆయన వ్యాపారాన్ని బట్టి వాళ్ళకు ముడుపు చెల్లించుకోవాలి, చెల్లిస్తేనే ఆయన records జాగ్రత్తగా చూస్తారు. లేకపోతేలేదు. ఒక ఉదాహరణ చెప్పుతాను. ఒక రోజు ఒక ఊరిలో కూర్చొని ఉంటె, మధ్యాహ్నం 1½ గంటలకు, అందరు భోజనము చేస్తున్న సమయంలో, ఎవరో cycle motor లో వాయువేగముతో వచ్చి అక్కడ మధ్య గ్రామంలో ఆగారు. ఏమిటి మోటారు సైకిల్ మధ్య గ్రామంలో ఆగింది, ఒక మారుమూల పల్లెటూరికి ఎందుకు వచ్చి ఆగింది అని అందరు ఆలోచిస్తున్నారు. ఆలోచించి బయటికి వచ్చాము ఏమి జరిగిందో చూస్తామని. బయటికి వచ్చేటప్పటికి, ఒక్క అయిదు నిమిషాలలో మ వాయువేగముతో ఆ మోటారు సైకిల్ వెళ్ళిపోయింది. అదేమిటి అని పరిశీలిస్తే ఆ మధ్య గ్రామంలో ఒక షావుకారు కొట్టు ఉన్నది అక్కడ, అక్కడికి ఇద్దరు సైకిల్ మోటారుపైన వచ్చి, ఆ కొట్టులో కాగితాలులాగి, వస్తువులను చిందరవందరచేసి, మిలటరీ సైనికుల లాగా వచ్చి, ఆయనను భయపెట్టేసరికి, అప్పుడు ఆయన వారిచేతిలో 500 రూపాయలు పెట్టేసరికి. వారు అప్పుడు ఆ కాగితాలు అక్కడ పడవేసి సైకిల్ మోటరులో వెళ్ళిపోయారు. అతను ఏడ్చుకుంటూ ఇదిగో నాకు ఈ విధంగా జరిగింది, 500 రూపాయలతోటి బ్రతుకు బయట పడినాను ఈ ప్రమాదం నుండి. బ్రహ్మాండమైన Sale Tax Officer వస్తాడు, ఈ వేళ నన్ను వాళ్ళు రక్షించారు. 500 రూపాయలతో నా గౌరవాన్ని నిలబెట్టు కొన్నాను. లేకపోతే నా ఋల్లు, వాకిలి, నా పరువు ప్రతిష్ఠలు అన్నీ

పోయేవి అని ఏడుస్తూ చెప్పాడు. ఇదేనా Sale Tax వసూలు చేసేటటువంటి పద్ధతి? ఈ ప్రభుత్వము ఇంత దారుణమైన పద్ధతిలో దీనిని చేపట్టడానికి ఆలోచిస్తుందా! ఎందుకు వారిపైన control పెట్టి అలాంటి cases పరిశీలన చేసి అటువంటి దుర్మార్గానికి, లంచగొండి తనానికి గురి అవుతున్న అధికారుల పైన శిక్ష వేయరు? అలాంటి పరిస్థితులలో, అందుకొరకే మేము చెప్పుతున్నాము. Enquiry Committee చెప్పింది. ప్రతి జిల్లా స్థాయిలో మీరు కమిటీని వేయండి. వ్యాపారస్తులను కూడా అందులో వేయండి ఎక్కడైనా ఇలాంటి అన్యాయాలు జరిగితే తప్పకుండా ఆకమిటీ పరిశీలనచేస్తుంది. ప్రభుత్వ దృష్టికి తెస్తుంది. పరిశీలన జరుగుతుంది. వ్యాపారస్థులకు కూడా విశ్వాసం కలుగుతుంది—యీపన్ను ప్రజలపైన పడుతోందని, నిర్వహణ న్యాయం జరుగుతుందని. ప్రభుత్వానికి పన్ను చెల్లించాలనే దృష్టి కలిగిస్తే దీనివల్ల ఎంతో ప్రయోజనం ఉంటుంది కాని ప్రభుత్వ అసమర్థత వలన. ఆచరణలో సక్రమంగా లేదు. 40 కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం ఎగవేస్తున్నారు వసూలు చేయడంలో ప్రభుత్వం అసమర్థత చూపిస్తోంది. ఈ సేల్ టాక్సు పెంచిన కొద్దీ ప్రభుత్వ యంత్రాంగం యింకా దుర్మార్గాలు చేయడానికి తోడ్పడుతుందేమోనని ప్రజలలో ఏవగింపు కలుగుతోంది కనుక యీ విధానాన్ని సంపూర్ణంగా వ్యతిరేకిస్తున్నాము—ఇప్పుడు యీ ఎన్ఫోర్సుమెంట్ పద్ధతి ఆపుచేయాలి. మేము చెపుతున్న పద్ధతిలో టర్నోవర్ 15 వేలకు, రిజిస్ట్రేషన్ 10 వేల దాకా పెంచి ఆ మార్పులతో తెస్తేతప్ప యింకొక విధానం ఏ విధంగానూ ప్రయోజనం ఉండదని చెపుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ టి. నాగిరెడ్డి:—అధ్యక్షా, యీ చట్టాన్ని నేను రెండు కారణాలవల్ల వ్యతిరేకిస్తున్నాను. దీనిని ప్రవేశపెట్టిన పద్ధతి, చర్చించటానికి అవలంబిస్తున్నటువంటి పద్ధతి సరియైనది కాదు. ఏదైనా ఒక చట్టం ప్రవేశపెట్టితే దాని ప్రభావం ప్రజల మీద ఎట్లా ఉంటుంది. బడ్జెట్టు మీద ఎట్లా ఉంటుంది. మన రాష్ట్రం యొక్క మొత్తం ఆర్థిక విధానం మీద ఎట్లా ఉంటుంది—యీ మూడు విషయాలు జాగ్రత్తగా పరిశీలించకుండా చట్టాన్ని ప్రవేశపెట్టడం చాలాతప్పు. మోటార్ వెహికల్స్ టేక్సేషన్ చట్టము గురించి మాట్లాడినప్పుడు నేను చెప్పాను. ప్రభుత్వం బడ్జెట్టు ప్రవేశపెట్టేటప్పుడు ఒక పాలసీ ఉండాలి. తన ఆర్థిక విధానం గురించి ఎసెంబ్లీకి జాగ్రత్తగా చెప్పాలి. తన ఆర్థిక విధానాలు, తను అవలంబించే పన్నుల విధానం ఎలాంటిదో దాని ప్రభావం ప్రజల మీద కాని, మన ఆర్థిక విధానం మీద కాని ఏ విధంగా పడుతుంది అనేది సభ్యుల దృష్టికి, ప్రజల దృష్టికి స్పష్టంగా తేవాలి. కాని యీ ప్రభుత్వం ఆపద్ధతి అవలంబించటం లేదు. గత సంవత్సరం కూడా యిదే చేసింది. యీ ప్రభుత్వానికి అసలు తన బడ్జెట్ మీద గ్రిప్ లేదు. తన ఆదాయం ఎంతో స్పష్టమైన అంచనా లేదు. తన ఖర్చుమీద అవసరమైన కంట్రోలులేదు. అందువల్ల మన బడ్జెట్ అవసరాలు గురించి యీ ప్రభుత్వం ఆలోచించనూలేదు. ఏదో గుడ్డెద్దు చేలో పడినట్లు, జరిగేది జరుగుతూ ఉంటుంది, వచ్చేది వస్తుంది, పోయేది పోతుంది అనే పద్ధతిగా నడుస్తోంది. ఇప్పుడు సేల్స్ టాక్స్ దేనికి వేస్తున్నట్లు? దీని ద్వారా వచ్చే

ఆదాయం ఎంత? ఇది మన బడ్జెట్ డెఫిసిట్ తీర్చడానికి యేమాత్రం తోడ్పడుతుంది?—యీ వివరాలన్నీ పరిశీలించి మా ముందు పెట్టారా అంటే లేదు. ఇటువంటి పన్నుల చట్టాలు ప్రవేశ పెట్టిన తరువాత ప్రభుత్వ దృష్టి ఎట్లా ఉన్నదంటే ఎవరికీ ఆలోచించడానికి అవకాశం లేకుండా వారి రోడ్ రోలర్ మెజారిటీతో ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా పాస్ చేయించుకునే దుర్మార్గపు దుర్బుద్ధి తప్ప సన్మార్గ బుద్ధితో, యిది ప్రజాస్వామ్యం అంటున్నాం కాబట్టి, అందరితో ఆలోచించిన మీదట రూపొందించి చక్కగా అమలు జరపాలనే ఆలోచన ఉన్నదా? అది కనపడదు. కనీసం దీనిని సెలెక్టు కమిటీకైనా పంపి చర్చించి జాగ్రత్తగా అమలు పరచడానికి పూనుకోకూడదా? గతసారి లాండ్ రెవిన్యూ బిల్లును కూడా హుటాహుటిగా తెచ్చి పాస్ చేయించుకునే వరకూ నిద్ర పోలేరు. ఇటువంటి బిల్లులు తెచ్చి చర్చించడానికి కూడా అవకాశం ఇవ్వకుండా రోడ్ రోలర్ మెజారిటీతో పాస్ చేసుకుంటున్నారు. నిన్న మోటారు వెహికల్స్ టాక్సేషన్‌కు అదే చేశారు. కనీసం ఒక సెలెక్టు కమిటీని వేసి వారి ద్వారా జాగ్రత్తగా పరిశీలించి అందరి అభిప్రాయాలు కనుక్కొని మంచి చెడ్డలు విచారించి పాస్ చేయడానికి ప్రభుత్వానికి ఉన్న ఇబ్బందులు ఏమిటి? ఇది యీ రోజు యీ సెషన్‌లోనే పాస్ కాకపోతే ప్రభుత్వం నడవదా? మరొక దిక్కు లేదా? దిక్కు లేకపోతే అధికారంలో ఎందుకు కూర్చోవాలి. ఎందుకు యింకొకరికి అవకాశం యివ్వకూడదు. రోడ్ రోలర్ మెజారిటీ అడ్డం పెట్టుకుని అన్‌డెమాక్రటిక్‌గా ప్రవర్తించడం తప్ప. తమ అధికారాన్ని దుర్వినియోగం చేయడం తప్ప ప్రజలకు వీలు కలిగేటట్లు డెమాక్రసీని వినియోగించే అధికారం ప్రభుత్వానికి లేదు, ఏ చట్టము తెచ్చినా న్యాయంగా సెలెక్టు కమిటీకి పంపే కనీసపు నీతిని అవలంబించడానికి యీ ప్రభుత్వం వ్యతిరేకం. కాబట్టి నేను ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తున్నాను. ప్రభుత్వ పద్ధతి చాలా దుర్మార్గం. మనం రిసెషన్‌లో ఉన్నామని రోజూ గవర్నమెంటు చెపుతోంది రిసెషన్ అంటే ఏమిటో వీరికి తెలుసా? ప్రజల కొనుగోలు శక్తి తగ్గి, ఉత్పత్తి వస్తువులు అమ్ముడు పోకుండా ఇండస్ట్రీస్ మూలపడి మొత్తం ఇండస్ట్రియల్ కెపాసిటీ వినియోగించుకో లేకుండా సగమో, నాల్గవ కెపాసిటియో వినియోగించుకొని మొత్తం ఎకానమీ అట్టర్ క్రైసిస్‌లో పెట్టడం రిసెషన్ ప్రజల కొనుగోలు శక్తి తగ్గడం తత్ ఫలితంగా ఉత్పత్తి వస్తువులు విడుదల లేక పోవడం తత్ఫలితంగా ఇండస్ట్రియల్ కెపాసిటీని వినియోగించుకోకుండా సగమో, నాల్గవ వంతో వినియోగించుకొనే దురవస్థ, దుర్గతి పట్టడం—యీ మూడు రెసిషన్‌కు ప్రధాన అంగాలు. యీ చట్టం పాస్ చేయడం అనేది రెసిషన్ యింక్రీజ్ చేయడానికి ప్రభుత్వం తీసుకొనే క్రిమినల్ చర్య అని ప్రభుత్వంమీద నేరారోపణ చేయదలచుకున్నాను. ఈ రెసెషన్‌ను ఫైట్ చేయడానికి తెచ్చిన చట్టమా యిది? కాదు. ఈనాడు ఏ ప్రజలకైతే కొనుగోలు శక్తి లేదో ఆ ప్రజలు కొనవలసిన ప్రధాన వస్తువుల మీద మరికొంత భారం వేసి కొనుగోలు శక్తిని క్షీణింప చేయడానికి తోడ్పడే చట్టము యిది. ప్రజలపై మోయలేని భారాన్ని వేయడానికి

ఏమి హక్కు ఉన్నది యీ ప్రభుత్వానికి. ఇప్పటికే ప్రజలు నిరుద్యోగంతో బాధపడుతున్నారు. రైతులు ఉత్పత్తి చేసే వస్తువులు ధరలు అనుకోకుండా పడిపోతున్న సమయం. దేశంలో ఆర్థిక విధానం తల క్రిందులై సర్వ నాశనం అవుతున్న సమయం. ఆ ఫలితాలు బడ్జెట్ మీద పడే సమయంలో సేల్స్ టాక్స్ తెచ్చి ప్రజల కొనుగోలు శక్తిని క్షీణింపజేసి తత్ ఫలితంగా మార్కెట్టును మరింత స్థంభింపజేసి దాని ఫలితంగా ఇండస్ట్రీస్ దాని వల్ల అండర్ ప్రొడక్షన్ లోకి తీసుకువెళ్ళే చట్టం అని దీనిని కే రెక్టరైజ్ చేయబోతున్నాను. ఏమి ఆలోచించి యీ చట్టం తెచ్చారు. రెసిషన్ ఫైట్ చేయడానికి ఫలానా చర్యలు తీసుకోబోతున్నామని అవి వివరంగా టేబిల్ మీద పెట్టి చర్చించి తగిన సాధనాలు వెతకడానికి అవకాశం లేకుండా చేస్తూ, ఏదో టింకరింగ్ చేస్తూ, దీనివల్ల ప్రజల మీద, ఆర్థిక విధానం మీద మొత్తం ప్రభావం ఏమిటో ఆలోచించకుండా చేయటం చాలా అపాయకరమైనటువంటిది. It is a dangerous thing for our economy. నేను ఒకటి సూటిగా అడుగుతున్నాను. ఇపుడు మీరు వేస్తున్నటువంటి పన్నులన్నీ దేనిమీద వేస్తున్నారు? ఏ మధ్య తరగతి ప్రజలైతే యీనాడు కొనుగోలు శక్తి క్షీణించి వాడికి వస్తున్న ఆదాయం చాలక తత్ఫలితంగా తన ఆదాయాన్ని పెంచుకోటానికిగాను యీనాడు గవర్నమెంట్‌వారి లా అండ్ ఆర్డర్‌ను దిక్కరించి వీధులలోనికి వస్తున్నారో వారందరిని బ్రహ్మానందరెడ్డిగారు గిల్లి మీరు ఆ మాదిరిగా వస్తే చాలదు, ఇంకా బ్రహ్మాండంగా రమ్మని వారికి యీనాడు ఒక ఆర్డర్ పాస్ చేస్తున్నట్లుగా నేను భావిస్తున్నాను. ఈ పన్నులన్నీ యీనాడు వేటిమీద వేస్తున్నారో జాగ్రత్తగా చూడండి. బెల్లం మీద మిత్రులు మాట్లాడి ఉన్నారు కాబట్టి, దానిమీద జరుగుతున్న అన్యాయం గురించి నేను చర్చించను. ప్రభుత్వం వేస్తున్న యీ పన్నుల యొక్క ప్రభావం ప్రజల మీద ఎట్లా పడుతుంది. ఏ విధంగా పడుతుంది అనే విషయం ప్రభుత్వం ఇక్కడ చర్చించకపోయినా, కనీసం వార్నింగ్ ఇవ్వటానికైనా మేము చర్చించాలికదా. మీరు బేఃఖాన్‌పైన పన్ను వేస్తున్నారు. దేనికి వేస్తున్నట్లు? కట్ పీసెస్ మీద వేస్తున్నారు. కట్ పీసెస్ కొనేది ఎవరు? పెద్ద పెద్ద మార్కెట్లలోకి వెళ్లి పెద్ద పెద్ద తానుల లోంచి కొనటానికి చేతగానివాడు కట్ పీసెస్ చీప్‌గా దొరుకుతాయని తనకు అవసరమైన కట్ పీసెస్ కొనుక్కోటానికి కట్ పీసెస్ షాప్స్‌కు వెళ్ళేవాడిమీద యీనాడు మరికొంత పన్ను వేస్తున్నారంటే అర్థం — యీ ప్రభుత్వానికి ఉన్న దృష్టిలోపమేనని అంటున్నాను ఎవరిమీద పన్ను వేయాలి, ఎవరు తేరగా దొరుకుతారు అని చూస్తారు. ఎవరైతే మరింత క్షీణించిపోతున్నాడో ఎవరైతే యీనాడు డిమోరలైజు అయి ఉన్నాడో, ఎవరైతే తన కాళ్లమీద తాను నిలబడ లేకుండా ఉన్నాడో అటువంటివాడిని ఏరి, వారిపైన ఇంకోరాయి వేద్దాము; వాడు తేరగా దొరికినాడుకదా అనే దృష్టి తప్ప యీ కట్ పీసెస్ మీద వేయటానికి వేరే కారణం ఏమి ఉన్నది? ఈనాడు ప్రభుత్వం రిఫైన్డ్ ఆయిల్ మీద చార్‌కోల్ మీద, గ్రౌండ్‌నట్ ఆయిల్ మీద, కోల్‌సైట్ మీద పన్ను వేసున్నారు.

శ్రీ ప్రగడ కోటయ్య:— మిత్రులు నాగిరెడ్డిగారు కట్ పీసెస్ గురించి చెప్పారు. అవి ఏవో పేదవారికి సంబంధించిన వస్త్రాలని అభిప్రాయపడుతున్నారు. 1937 ప్రారంభం నుండి 1957 ఆగస్టు వరకు అన్ని రాష్ట్రప్రభుత్వాల వారు అన్ని రకాల మిల్లు బట్టల మీద సేల్సుటాక్సు విధించి ఉన్నారు. ముఖ్యంగా రాజాజీగారు చేనేతపరిశ్రమకు కొంత రక్షణకలుగజేయాలనే ఉద్దేశంతో 1937 లో ఇది ఇంట్రడ్యూస్ చేశారు. అది కొంత లూక్రేటివ్‌గా కనిపించేటప్పటికి అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడ మిల్లు బట్టల మీద అమ్మకం పన్ను వేశాయి. మీడియమ్, ఫైన్, సూపర్ ఫైన్ యీ మూడు కేటగిరీస్ మీద సేల్సుటాక్సు వేరు వేరు రేట్స్‌తో వేస్తున్నారు. 57 లో గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు "మేము ఎడిషనల్ ఎక్సైజు డ్యూటీ వేసి ఆయా రాష్ట్రాలకు అమ్మకం పన్ను వల్ల వచ్చే ఆదాయాన్ని తిరిగి మీకు ఇస్తున్నాము కాబట్టి మీరు సేల్సుటాక్సు నుండి యీ మిల్లు బట్టలను మినహాయించాలి" రాష్ట్రప్రభుత్వాలను కోరినారు. దానిని రాష్ట్రప్రభుత్వాలు అంగీకరించినవి. వాటిని డిక్లేర్డ్ గుడ్స్‌గా ఇండియా ప్రభుత్వం వారు ఏర్పాటు చేశారు. ఇండియా ప్రభుత్వం విధిస్తున్నటువంటి ఎక్సైజ్ డ్యూటీ నుండి తప్పించుకోటానికి మంచి బట్టలను కూడ నాలుగైదు ఆరు గజాల తుంపులుగా చేసి గవర్నమెంట్ ఆఫ్ ఇండియాను మోసం చేసి బయటకు తీసుకు వచ్చినటువంటి మిల్లుబట్టలే యీ కట్ పీసెస్, అవి చాల ఖరీదు అయిన బట్టలే. ఆ విధంగా మిల్స్‌వారు ఒకవైపున గవర్నమెంట్ ఆఫ్ ఇండియాను మోసం చేస్తున్నారు. డిక్లేర్డ్ గుడ్స్‌లో కట్ పీసెస్ లేవు. అందువల్ల వాటిపై ఏ విధమైన పన్ను లేకుండా పోవటంవల్లనే మూడు సంవత్సరాలక్రితం వరకు మన రాష్ట్రంలో ఏ బస్తీలోను కట్ పీసెస్ దుకాణం లేనిపరిస్థితి ఉండగా, గత మూడు నాలుగు సంవత్సరాలుగా ప్రతి బస్తీలోను వందలకొలది కట్ పీసెస్ దుకాణాలు ఏర్పడటానికి కారణం అయినది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు ఇవ్వవలసిన పన్ను ఎగవేసి, మంచిబట్టలనే అక్కడ ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్‌ను కట్టుకొని వాటిని ముక్కలుగా బయటకు తీసుకువచ్చి అటు ప్రభుత్వాన్ని దగా చేస్తున్నారు. ఇటు చేనేత పరిశ్రమను చాలా నష్టపరుస్తున్నారు. కాబట్టి కట్ పీసెస్ మీద పన్ను వేయడమన్నది కొత్తగా వచ్చింది కాదు. ప్రారంభం నుండి మిల్లు బట్టల మీద పన్ను ఉన్నది తప్పించుకుపోయినదానిని ఇపుడు విధిస్తున్నారు.

(Dr. T. S. Murthy in the chair)

శ్రీ టి. నాగిరెడ్డి:— ప్రభుత్వాన్ని మోసం చేయటానికి పెద్ద పెద్ద మిల్లులవారు ప్రయత్నం చేశారు. వారిని పట్టుకోటానికి చేతకాని ప్రభుత్వం యీ జనం మీద విరుచుకుపడతానంటున్నది. ఇదేమిటో నాకు అర్థం కావటం లేదు ఎవరోపైన ఉన్నవాడు, బొంబాయిలో ఉన్న మిల్లు ఓనర్స్, ఇండస్ట్రియలిస్ట్స్ ఎక్సైజ్ డ్యూటీ నుండి తప్పించుకోటానికి నాలుగైదు ఆరు గజాల క్రింద బట్ట కత్తిరింపులు చేసి ఇక్కడ అమ్ముతున్నారు. ఆ కత్తిరించేవాడిని పట్టుకోలేరు. ఆయన అక్కడ గవర్నమెంటును మోసంచేస్తున్నారు; ఇక్కడప్రజలను మోసంచేస్తున్నారు. అయినా ఆయనను పట్టుకోటానికి చేతకాని ప్రభుత్వం ప్రజలపైనవిరుచుకు పడుతున్నది. ఎందుకంటె గవర్నమెంట్ ఆయన లాలోచీ, వారిద్దరు స్నేహితులు,

ఇద్దరు తోడుదొంగలు. ఈ తోడుదొంగలు ఇద్దరు కలిసి జనం మీద పడుతున్నారు. ఇంతకన్నా దుర్మార్గమైన ఆలోచన వేరొకటి నాకు కనపడలేదు. మీకు చేతనైతే ఆ దుర్మార్గాన్ని ఫస్ట్ పాయింట్‌లో పట్టుకోండి. అది చేతకానివాళ్ళకు జనంమీద పడటానికి మీకు హక్కు ఏమి ఉన్నదని అడుగుతున్నాను. మీకు డబ్బులేకపోతే — ముందు పేదవాడికి జీతాలు ఇవ్వటం మానుకో అనే పద్ధతిగా వుంది. ఎందుకంటే బడ్జెటులో డబ్బులేదు శాంక్షన్ చేయటానికి వీలులేదు. కాబట్టి ఎవరి నెత్తిమీద పడదాము? పెట్టివాడి మీద, తలారిల మీద, టీచర్ల మీద పడదాము. ముందు వారికి జీతాలు ఇవ్వటం మానదాము; మన జీతాలు మాత్రం ఒకటవ తేదీన తీసుకొందాము; — ఇదే ప్రభుత్వ ఆలోచన ఆలోచనా విధానం అన్నింటికి ఒకటే. అది స్ట్రయిట్ లైన్‌మీద ఉంది. దానికి కర్వ్సులేవు. ఈ ఆలోచనావిధానం మేరకు ఇపుడు చార్ కోల్ పైన పన్ను వేశారు; ఇంక్రీజ్ చేశారు కట్ పీసెస్‌మీద వేశారు. గ్రౌండ్‌నట్ ఆయిల్ మీద ఇంక్రీజ్ చేస్తున్నారు. కోల్ సైట్ మీద వేస్తున్నారు. కోల్ సైట్ అంటే ఏమిటో అనుకొంటున్నారేమో. ఇపుడిపుడు మధ్యతరగతి ప్రజలు వినియోగిస్తున్నటువంటి వంటబొగ్గు కూడఅదే. ఏ మధ్య తరగతి ప్రజలైతే యీనాడు అందరికన్నా ఎక్కువగా యీ ఆర్థిక సంక్షోభంలో నలిగిపోతున్నారో — ప్రభుత్వం వెతికి వెతికి వారి మీద వేస్తున్న యీ పన్నుల విధానానికి నేను సుతరామూ వ్యతిరేకిని. కాబట్టి నేను యీ బిల్లును తప్పనిసరిగా వ్యతిరేకించక తప్పదు. పోనీ ఇంత వేస్తున్నాము. మన బడ్జెట్ ఏదైనా బాగుపడుతుందా? ఆ గ్యారంటీ అయినా ఇస్తారా? అది ఎట్లా ఇస్తావు? అమెరికావాడు వచ్చి ఢిల్లీ నెత్తిన కూర్చుంటే, ఢిల్లీవాడు వచ్చి మన నెత్తిన కూర్చుంటే, మనం వెళ్ళి జనం నెత్తిన కూర్చుంటాము. అదీ ప్రాసెస్. మనకు ఢిల్లీ ప్రభుత్వం ఇవ్వవలసిన డబ్బు ఇవ్వనిరాకరించింది. 112 కోట్ల నుండి 75 కోట్లకు దిగింది. 75 నుండి 56 కు తగ్గింది. వచ్చే సంవత్సరం 35 కోట్లకు దిగుతుందేమో. తర్వాత ఓటులు వెల్లికలు వేసి నేను దివాళా తీశాను అని చెబుతుంది. ఈ ప్రభుత్వము ఢిల్లీ ప్రభుత్వము ఇద్దరూ ఏకమై ఒక ఆర్థిక సంక్షోభాన్ని యీ దేశంలో పుట్టించి వెనుకబడిన రాష్ట్రమైనటువంటి ఆంధ్రరాష్ట్రాన్ని మరింత ఆర్థిక సంక్షోభంలో ముంచి యీనాడు ఏమిచేయటానికి దిక్కుతోచక వరుసపెట్టి జనం మీద పడతారా? దాని ద్వారా ఆర్థిక సంక్షోభం నుండి అధిగమిస్తారా? అధిగమించలేరు ఇలాంటి చర్యల ఫలితంగా ఆంధ్రరాష్ట్రంలోని ఆర్థిక సంక్షోభం మరింత తీవ్రమై రానురాను ఇది దుర్దశకు చేరుకొని మనం ఇందులో నుండి బయటపడలేని దుస్థితిని మన ప్రభుత్వం తన ఆర్థిక విధానాల ద్వారా సృష్టిస్తున్నదిసుమా, ఖబడ్దార్ అని హెచ్చరిస్తున్నాను. అంగీకరించకపోవచ్చును. కాని కొన్నాళ్ళు అయిన తరువాత నెత్తికి ఎక్కి కూర్చున్న రాక్షసిని దింపలేక ఆనాడు మనం కూలిపోతే అప్పటికైనా దీనిని గురించి ప్రభుత్వం వారు అర్థం చేసుకోగలుగుతారేమో తప్ప ఈనాడు అర్థం చేసుకోగలుగుతారని, దానికి తగువైన చర్యలు తీసుకోగలుగుతారని, నేను మాత్రం ఆశించను. ఇది క్రొత్త కాదు. తరువాత ఈ దినమే విన్నాను. వాళ్ళు recession లో నుంచి బైట పడడానికి గాను Railway fares increase చేశారు. సెహబాస్. అన్నిటికన్న బాగున్నది. Bus fares increase చేయాలని

బ్రహ్మానంద రెడ్డిగారు మొన్ననే ఒక చట్టం pass చేశారు. మనకు bus fares increase అవుతాయి. బహుశః కార్డులు కవరులు ధరలు పెరుగుతాయి. ఇంకా అది రాలేదు. ఇంకా ఎన్ని పెరుగుతాయో ! Recession పెరిగే కొద్దీ పన్నులు పెరిగి, పన్నులు పెరిగేకొద్దీ ప్రజల కొనుగోలు శక్తి తగ్గి, ప్రజల కొనుగోలుశక్తి తగ్గేకొద్దీ production తరిగి, production తరిగేకొద్దీ unemployment పెరిగి- this is most vicious circle, circle of crisis, circle of economic recession. ఈ నాడు దీనిని break చేయడానికి బదులు దీనిని పోషించి పెంచి దీనికి ఒక ప్రోత్సవం యిచ్చి, దీనిద్వారా భారత దేశానికి మొత్తంగాను, ఆంధ్ర దేశాన్ని ముఖ్యంగాను సర్వనాశనం చేయడానికి తోడ్పడుతున్నటువంటి ఈ ఆర్థిక విధానమును మనం వ్యతిరేకించాలి. ఈ చట్టాన్ని వ్యతిరేకించక తప్పదు, ఈ కారణాల చేత from A to Z I am against it, కనీసమైన యింగితం ఉన్న ప్రతి democrat, ప్రతి ప్రజాస్వామ్యవాది తప్పనిసరిగా దీనిని వ్యతిరేకించి తీరుతాడు అని నేను ఆశిస్తున్నాను.

श्री बदरी विशाल पित्ती :-अध्यक्ष महोदय। इस बिल के संबन्ध में कहते हुओ वैसे पूरे सेल्स टेक्स के संबन्ध में मैं एक बुन्यादी बात कहना चाहता हू। वह यह कि इस संबन्ध में जो कानून है उस में बहुत घपला है उस में बहुत सी त्रुटियां है जिसकी वजह से इस में बहुत धांघलियां चलती हैं। और इस से छोटे और बडे अफसरो और व्योपारियों को सब ही को मौका मिल जाता है। मैंने पिछले साल भी यह सुझाव दिया था कि इस के लिये विशेषज्ञों की एक समिति बुलाओि जाये जो सेल्स टेक्स कानून पर विचार करके इस कानून को तर्क संगत और व्योहारिक बनाये। मैं इस सुझाव को इस अवसर पर फिर दोहराता हूं। यदि अैसा किया जाये तो हमारे राज्य की आय भी बढेगी और इस कानून से व्यापारियों को जो परेशानी होती है वह भी दूर होगी और अधिकारियों की धाघलियां भी कम होगी मैं यह नहीं कहता कि बिलकुल खत्म होजायेगी मगर कम जरूर होंगी।

इस भूमिका के बाद मैं यह बतलाऊगा कि सेल्स टेक्स में एक अप्रेल १९६७ तक ३,३३,७०,२३७ रुपये बकाया है। इसपर विचार करना चाहिये। हमारे कानून आखिर किस ढंग के होते है। सेल्स टेक्स जैसे मामले में भी इतना अधिक बकाया चला आता है। इसका कारण भी मैं यही समझता हूं कि सेल्स टेक्स का कानून बहुत ही गुथा हुआ है। मेरी समझ में नहीं आता कि सरकार किस विचित्र ढंग से चलती है। कुछ दिन पहले एक बिल पेश किया गया था उसके उद्देश्य और कारण यही बतलाओ गये थे और आज १९ तारीख को मुख्य मंत्री जी और सरकार की ओर से यह बिल पेश किया जा रहा है। मेरी समझमें नही आता कि जब हम इस के लिये इतना बडा कानून विभाग रखते है अधिकारियों को बडी बडी तनखाहें देते हैं क्या वह बराबर विचार नही करते और मन माने बैठकर किसी भी समय जैसा चाहे कानून बनाकर पेश करदेते हैं। एकसाइज ड्यूटी के बारे में दो तीन चीजें आपके सामने रखना चाहता हूं। इसमें Fents or cutpieces of mill cloth and power loom cloth पर सेल्स टेक्स लगाया गया है। इस की वजह से हजारों छोटे व्यापारियों को मुशकिल होगी

बड़े व्यापारियों पर तो हाथ डालने की सरकार को हिम्मत नहीं होती बल्कि एक माने में उनका और सरकार का रिश्ता है। सरकार कहती है कि छोटे व्यापारी जो अपनी आवाज नहीं उठा सकते उन को पीसो। इसी आधार पर उन छोटे व्यापारियों पर एक और शिकजा कस दिया गया है। इसमें बहुत सी विरोधी बाते है इस अर्थ में विरोधी हैं कि क्लाज १४ में यह कहा गया है कि फेंट्स और कम्पीसेस पर सेल्स टेक्स लगाया गया है और एक्सप्लेनेशन में कहा गया है कि "But in respect of the sales of such of those goods on which no duty of excise is levied by Government of India, the exemption from the levy of sales tax under the Andhra Pradesh General Sales Tax Act should not apply. This clause therefore amend clause 8 etc. etc."

भारत सरकार के एक्साइज मेनवल में यह कहा गया है कि

*"Fents means cut pieces of cotton fabrics including cut pieces* of Dhothis and Sarees but not including cut pieces of towels of length of 92 centi metres or more and not exceeding 2.1 meters and includes also damaged cotton fabrics not exceeding 2.1 meters."

इस के बाद उस पर जो सेंट्रल एक्साईज ड्यूटी लगती है।

'On Fents of superfine and fine variety 66.1 paise per K. G. and on' medium and course variety 11 paise per K. G. The additional excise on superfine and fine varieties 22.1 paise per K. G. and on medium and course variety 4 45 paise per K G.

यह मैं भारत सरकार के एक्साईज मेनवल से पढ़कर सुना रहा हूं। इस के साथ ही जो एक्सप्लेनेशन दिया गया है उस मे कहा गया है कि एक्साईज ड्यूटी का सवाल नही हैं। इस लिए इसपर सेल्स टेक्स लगा देते हैं। इस संबन्ध में सेन्ट्रल एक्साइज मेनवल के पृष्ट पाच सौ नवासी पर कहा गया है।

" Additional distribution of additional duties on Textiles :— provided that if during that financial year, there is levied and collected in any State specified in the Table tax on the sale or purchase of cotton fabrics — Rayon or artificial silk fabrics or Woolen fabrics by or under any law of that State, no sums shall be payable to that State under Clause B in respeet of that financial year unless the Central Government by special order otherwise direct....

तो मैं यह पूछना चाहता हूं कि आंध्र प्रदेश सरकार को जो १२० लाख रुपये मिलेते हैं इसपर सेल्स टेक्स लगाने के बावजूद मिलेगे या कोओी खास फायदा मुख्य मंत्रीजी या आंध्र प्रदेश सरकार को मिलरहा है जिस की वजह से यह १२० लाख रुपये के नुकसान को बरदाश्त करने के लिये तैयार है।

आखिर में एक और बात कहना चाहता हू। यहां बिल के साथ जो स्टेटमेंट आफ आब्जेक्ट्स एंड रीजंस पेश किया जाता है वह सदस्यों को सही सूचना देने के लिये सही दिशा बतलाने के लिये होता है। लेकिन यहां इसमें जान बूझकर या बगैर जानकारी से परस्पर विरोधी बातें कही गई है। भारत सरकार के कानून में एक बात है और यहां जो बिल पेश

किया गया है उस में अन्तर है। और स्टेटमेंट आफ आब्जेक्टस एंड रीजंस में गलत बात कही जाती है। इस के परिणामस्वरूप आंध्र प्रदेश को नुकसान भी हो सकता है। इस लिये मैं आग्रह करूंगा कि इस पूरे सेल्स टैक्स कानून पर विशेषज्ञों की समिति बुलाकर उस समिति में इस पर विचार किया जाये तो अच्छा होगा। तब तक इस बिल को वापस लिया जाये।

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—అధ్యక్షా, సేల్సుటాక్సు విషయంలో ముఖ్యంగా చిన్న వ్యాపారస్థులకు చాలా బాధగావుంటూ వున్నది. కొంచెం డబ్బుతో, కొద్ది టర్నోవర్‌తో వ్యాపారం మొదలు పెడుతాడు, సబ్బులు మొదలైనవి పెట్టుకుంటాడు. రూపాయివుంటే రెండు పైసలు మాత్రం వాటిలో దొరుకుతుంది. చిన్న వ్యాపారస్థుడు రోజుకి ఎంత వ్యాపారం చెయ్యగలడు? అనే విషయం ఆలోచించాలి. సబ్బులుగాని, యివి అన్ని చోట్ల, ప్రొవిజన్స్ అమ్మే చోట కూడా వుంటాయి. అందుచేతచాలా ఎక్కువ వ్యాపారం జరిగితే రోజుకు 80, 40 రూపాయిల కంటే ఎక్కువ దొరకదు. అందులో చార్మినార్ సిగరేట్లు మొదలైనవి పెట్టుకుంటారు ఈ మొత్తం పైన కలిపి సేల్సుటాక్సు వేస్తారు. దీనిపై యిన్‌కంటాక్సు వేస్తారు. నాగిరెడ్డిగారు చెప్పినట్లుగా యీ సేల్సు టాక్సు యినస్పెక్టర్సు, యీ డిపార్టుమెంటువారు యీ దుకాణాలలోకి సడిన్‌గా వెడతారు. వెళ్లంగానే క్యాష్ ఎక్కడవుంటుందో, బుక్స్ ఎక్కడ వుంటాయో చూసి పట్టేస్తారు. ఈ అల్లరికి వాళ్లుభయపడి ఏదో కాస్తయిస్తే వాడువెళ్లిపోతాడు, ఇదీజరుగుతున్నది. ఇటువంటి అన్యాయాలు జరుగుతూవుంటే ప్రభుత్వం ఎందుకని ఆలోచించదు. ఈ నాడు ప్రభుత్వం యీ టాక్సు ఎవరిపైన వేస్తున్నదీ! మొదట ఆ విషయం గ్రహించాలి. అనంతా ప్రభుత్వబొక్కసంలోకి ఎందుకని రావడం లేదనే విషయం గమనించాలి. మేము అసెంబ్లీకి రావడంతోనే పన్నులు తీసుకు వచ్చారు. ఆ విషయం మనం గత సంవత్సరం గమనించాము. ఇన్నిపన్నులు వేస్తున్న లోటు మాత్రం వుండడంలేదు. ఎందువలన? ఈ విషయం ప్రభుత్వం ఎప్పుడైనా ఆలోచించిందో. దినదినం బీదవాడు బిచ్చగాడై పోతున్నాడు; లక్షలు, కోట్లు సంపాదిస్తున్నవాడు సుఖంగా వున్నాడు. లక్షలు, కోట్లు సంపాదిస్తూ దొంగ లెక్కలు చూపిస్తున్న వ్యాపారస్థుల్ని ఎంతమందిని యీ డిపార్టుమెంటువారు పట్టుకున్నారు? ఇందులో యిన్ని అవకతవకలు వున్నాయని తెలిసినప్పటికీ ప్రభుత్వం ఎందువలన తగుచర్యలు తీసుకోవడంలేదు. బ్లాక్ మార్కెటీర్స్‌పై ఎందుకు చర్యలు తీసుకోరు? ఎందుకని చిన్నవాడినే ఎప్పటికీ పీడిస్తూ వుంటారు? ప్రభుత్వం డబ్బు కావాలి అంటూవున్నదిగదా. డబ్బు రావడానికి కన్‌స్యూమర్‌పై పడడమొక్కటే మార్గమా? డబ్బువచ్చే విధానాలే యింకేమీ లేవో? నమాత్రం సరిగ్గా అమలు కాకుండా వున్న ప్రొహిబిషన్ ఎత్తివేస్తే యీ బాధలన్నీ వుండవుగదా. ప్రొహిబిషన్ విషయం వస్తే యీ కాంగ్రేసువారు మహాత్మాగాంధీ ఏమిచెప్పారో చెబుతూవుంటారు. అయితే ఆంధ్ర ప్రాంతంవారిని మాత్రంత్రాగ వద్దని తెలంగాణా ప్రాంతంవారిని త్రాగమని మహాత్మాగాంధి చెప్పారా? ఇక్కడివారు మాత్రం త్రాగి టాక్సు కట్టాలో? ఇది ఏమి ప్రచారమో, ఎప్పుడైనా ఆలోచించారా? నల్గొండ

జిల్లాలో ఒక వూరికి నన్ను తీసికెళ్లినప్పుడు చూశాను. ఆ చుట్టూ ప్రక్కల అమ్ముతూవుంటారు. ఎక్కడయితే అమ్మకూడదంటున్నారో అక్కడే విచ్చలవిడిగా అమ్ముతున్నారు. ఇది ఏమిసిద్ధాంతమో నాకు అర్థం కావడంలేదు దిన దినం బీదప్రజలపై పన్నులు పెంచడంకంటే దీనినెందుకు రద్దుచేయకూడదు ? అంతేగాక, కోల్ సైట్, బ్రిక్స్, బాంబూస్ మొదలైనవి కూడా యిందులోకి తీసుకొచ్చారు. ఇవి ఎవరికి అవసరం. వారి ఆర్థిక పరిస్థితి ఏ విధంగా వున్నది ఆ విషయం ఎప్పుడైనా ఆలోచించారా? డిపార్టుమెంటువారి pockets మాత్రం లక్షలు పోతున్నవి. అటు సామాన్యుడిపై పన్ను భారం పెరిగిపోతున్నది, ప్రభుత్వానికి మాత్రం డబ్బు రావడం లేదు. బీదవాడికి ఎటువంటి రక్షణాలేదు. నా మనవి ఏమంటే — కోల్ సైట్, బ్రిక్స్, టైల్స్ కట్ పీసెస్ యీ మొదలైన వాటినన్నింటికి exemption యివ్వండి. ఈ చిన్న చిన్న వాటిపై వేసి బీదవాడి జీవితం మరింత బాధాకరంచేయడం కంటే వీటికి exemption యిచ్చి, ప్రొహిబిషన్ ఎత్తివేయండి. ఇది బర్నింగ్ ప్రాబ్లెం ఇక్కడ కూర్చుని, ఆలోచిస్తే వారికి పేదల కష్టాలు తెలియవు. ఆఫీసర్సు వ్రాసేదానిపై సంతకాలు చేయడం తప్ప బీదవాడు, చిన్నవాడు, సామాన్యుడి life తో వీరికి ఏ మాత్రం touch లేదు. అందువలన కాగితాలపై ఆలోచనకూడా యీ నాడు సామాన్యుడి జీవితం ఏ విధంగా వున్నదో గమనించి చేయండని మనవి చేస్తున్నాను. ఈ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రామనాథం :— అధ్యక్షా, మొట్టమొదట యీ బిల్లును తీసుకొచ్చే విధానానికి మనం నిరసన తెలుపవలసివున్నది. బడ్జెటు ద్వారా పన్నులు సూచించే విధానం వుండగా, అమెండుమెంటు రూపంలో పదేపదే పన్ను భారం ప్రజలపై మోపడం ఒకపద్ధతి అయిపోయింది. ఈ పద్ధతిని మనం గ్రహించవలసి వున్నది. ప్రత్యక్ష పన్నులద్వారా కంటే పరోక్ష పన్నుల ద్వారానే ఎక్కువ ఆదాయాన్ని రాబట్టడానికి ప్రభుత్వం యీ విధానాన్ని అవలంబిస్తున్నది. ప్రత్యక్ష పన్నులువేస్తే ప్రజలు react అవుతారని, ప్రతిపక్షం వస్తుందని, ప్రజలకు తెలియకుండా చాటుగా యీ విధంగా ప్రభుత్వం చేస్తున్నది, అమ్మకం పన్ను అనేది ప్రతివారిపై ఏదో ఒక రూపేణా ఎప్పుడో ఒకప్పుడు ప్రతి వస్తువుపై పడే పన్ను. ఇది నిజంగా మనం గ్రహించ వలసినది. అసలు యిప్పటికే యీ పన్ను చాలా ఎక్కువగా వున్నది. ఒక ప్రక్కన యిది ఎక్కువ అనిగోలపెడుతున్నప్పటికీ, దీనిని మరింత పెంచుకుంటూ వెడుతున్నారు ప్రజలు నిస్సహాయులుగా చూస్తున్నారు. దీనివలన ఆదాయం 75 లక్షలు అంటున్నారు. ఇది నమ్మతగినది కాదు. ఈ పన్ను భారం వలన ధరల పెరుగుదల విపరీతంగా వుంటుందనే విషయం మనం మరచి పోకూడదు. ధరలను అదుపులో పెట్టడం మా వుద్దేశం అని ప్రభుత్వం చెబుతూవుంటుంది. పన్ను ధరలోసగ భాగం అయిపోతే ప్రభుత్వం యింక ధరలను ఎట్లా అదుపులో పెడతారని ప్రశ్నిస్తున్నాను ప్రజాసామాన్యానికి అవసరమైన వస్తువులపై పన్ను తగ్గిస్తే ధరలు తగ్గుతాయికాని, పన్ను పెంచడం వల్ల తగ్గవు. ఈ విషయం మన ప్రభుత్వానికి తెలియదనే అనుకోవాలా?

అప్పుడే ధరలను కంట్రోలు చేయగలిగినవారము అవుతాము. ఈ ధరలను యిట్లాగే పెరగనిచ్చేనట్లయితే ఇదొక విషస్ సర్కిల్ అవుతుంది. ధరలు పెరిగాయని జీతాలు పెంచడం, జీతాలు పెరిగాయని ధరలు పెంచడం, ధరలు పెరిగాయి కాబట్టి పన్నులు చాల స్వల్పభాగమనే ఉద్దేశంతో పన్నులువేసి వసూలు చేయడం జరుగుతోంది. ధరలు అదుపులో పెట్టాలన్నప్పుడు అమ్మకం పన్ను ఈ విధంగా వేయడం సబబుకాదు. దీనిని గురించి ప్రభుత్వంవారు ఆలోచించవలసిన అవసరం వుంది ఇప్పటికే ఇండస్ట్రియల్ రెసిషను వచ్చింది. ఇప్పటికే ఆయిల్స్ ధరలు అనేక ఇతర వస్తువుల ధరలు తగ్గిపోతున్నాయి. కొన్ని సరుకుల ధరలను నిలబెట్టవలసిన బాధ్యత ప్రభుత్వంమీద వున్నది. ధరలు పడిపోతున్న సరుకులమీద ప్రభుత్వం సేల్సు టాక్సు రూపేణా పన్నులు పెరగడం అంటే రైతుకు గిట్టుబాటు కాని ధరలను ఏర్పాటుచేయడమే అవుతుంది. ఈ పన్నులవల్ల ఖర్చుకాకుండా వున్న అనేక పారిశ్రామిక వస్తువులు—ఆ రెసిషను తగ్గించడానికి బదులు యింకా ఎక్కువ చేయడానికే దోహదమవుతుంది. మనకు ఇండస్ట్రీలులేవు, వ్యాపార సంస్థలు లేవు అని చెప్పుకుంటూకూడ యింకా మన రాష్ట్రానికి అన్యాయం చేసినట్లవుతుంది. ఇటువంటి పరిశ్రమలను కాపాడుకోవలసిన బాధ్యత ప్రభుత్వానికి వున్నది కనుక యిటువంటి వస్తువులమీద పన్ను వేయకుండా వుండడం చాల అవసరం ఇది ప్రభుత్వం గమనించాలి. సభానాయకులు హైకోర్టు డెసిషను వల్ల తిరిగి యీ మార్పు కేవలసివచ్చిందన్నారు. బెల్లం ఉత్పత్తిదారులపైన టాక్సు వేస్తున్నామని చెప్పారు. ప్రతి సారికూడ కోర్టులో ఒక డెసిషన్ రావడం దానిని ఏ విధంగా తప్పించుకుందామా అని ఆలోచించి ఏదో ఒకవిధంగా బిల్లు తెచ్చి మళ్లా ఆ పన్ను వేయడం పరిపాటి అయిపోతోంది. లాండు రెవిన్యూ విషయంలో కూడ సుప్రీంకోర్టు వరకు వెళ్లి, ఆ ఆక్టు చెల్లదని సుప్రీం కోర్టు నిర్ణయం చేసినతరువాత తిరిగి ఇంకొక రూపంలో తెచ్చి మళ్లా ఆ పన్ను వేయడం జరిగింది. ఇది చెల్లదని, తగదని కోర్టువారు నిర్ణయం చేసిన తరువాతకూడ తిరిగి యింకొక రూపంలో ప్రజలమీద రుద్దడానికే ప్రభుత్వం ఆలోచిస్తోందని దీని ద్వారా కూడ నిరూపణ అవుతోంది. బెల్లం ఉత్పత్తిదారులమీద పన్ను పడకూడదని హైకోర్టు నిర్ణయం చేసినప్పుడు తిరిగి ఆ పన్ను ఆ ఉత్పత్తిదారులమీద వేయడం అన్యాయం. ఈ పన్ను 1963 ఆగస్టు ఒకటవ తేదీనుంచి అమలులోకి వచ్చినట్లుగా భావించాలని కోరడంకూడ అన్యాయం. ఆనాడు ఏ కమిషను వ్యాపారస్థుడో రైతు దగ్గరనుంచి బెల్లం కొనిపోయి, ఆ పన్ను చెల్లించకుండా వున్నందువల్ల ఈ నాడు అది రైతు దగ్గరనుంచి వసూలుచేయడం చాల అన్యాయం. ఆ నాడే యీ పన్ను వుందనుకుంటే ధర ఎక్కువచేసి అమ్మడమో, లేదా ఆ కమిషను వ్యాపారస్థుడు కట్టేటట్లు చేయడమో జరిగేది. కాని, యీ నాడు అది డైరక్టుగా రైతుమీద వేయడం మాత్రం అన్యాయం. ముఖ్యమంత్రిగారుకూడ రైతుమీద వేయడం ధ్యేయం కాదని చెప్పారు కాబట్టి ఆ విధంగా ఈ బిల్లును సరిచేయడం సబబుగా వుంటుంది. బులియన్‌మీద 2 పర్సెంటు వేయడం చాల అన్యాయం. బొంబాయిలో $\frac{1}{4}$ వంతు వున్నది. ఈ పన్నువల్ల యింకా

ఇవేజను జరిగి లోపాయికారిగా బంగారం బ్లాకు మార్కెటులో కొనుక్కోవడం జరుగుతుంది. మన రాష్ట్రంలో బంగారం వ్యాపారమే పూర్తిగా దెబ్బతింటుంది.

ఈనాడు రైతులను ప్రోత్సాహం చేయాలని చెబుతూ ట్రాక్టర్సు విడిభాగాలమీద, టైర్సుమీద టాక్సులు వేస్తే వారికి సహాయం చేయడంకాదు, వారిని ఇరుకున పెట్టినట్లవుతుంది. చేనేత పారిశ్రామికులకు ఇంక రిబేటిమెంటు యివ్వాలని చెబుతూ యీ బిల్లు రూపేణా సిల్కుమీద టాక్సు వేస్తున్నారు. ఈ టాక్సుతో మన రాష్ట్రంలో వున్న కాస్త సిల్కు పరిశ్రమ—ఇది ఇతర రాష్ట్రములలో వున్న దానికి సరిపడునంత లేకపోయినప్పటికి పైకివస్తున్నవారిని ఎంకరేజ్ చేయడానికి బదులు ఈ మార్కెటును బయట రాష్ట్రాలకు డైవర్టు చేస్తున్న విషయం ప్రభుత్వం గమనించాలి. చేనేత వారికి కావలసినంత డిమాండులేక, ఉత్పత్తి అయిన సరుకు నిలవ వుండిపోయి కష్టపడుతున్న ఈ తరుణంలో యీ సిల్కుపైన టాక్సువేసి వారి కష్టం ఎక్కువ చేస్తున్నారు. కాని వారికి ఏవిధమైన విసులుబాటు చూపించినట్లు కాదని విషయంకూడ గమనించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. యీ బిల్లు జనరలుగా ప్రజానీకాని కంతటికి కూడ భారం కేబోతోంది కనుక దీనిని ప్రభుత్వంవారు ఉపసంహరించు కోవడం సబబుగా వుంటుంది. లేక పబ్లిక్ ఒపినియన్‌కు సర్క్యులేట్ చేయడం గాని, సెలక్టు కమిటీకి పంపించడంఅయినాగాని బాగుంటుందని భావిస్తూ ప్రభుత్వం యీ విషయం తప్పకుండా గమనించాలని కోరుతున్నాను. లేకపోతే తప్పకుండా మనమంతా కూడ దీనిని వ్యతిరేకించవలసివుంటుంది. ఈ అవకాశమిచ్చిన మీకు అభినందనలందచేస్తూ నేను సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎం. వెంకటనారాయణ:—అధ్యక్షా, ఈనాడు సభా నాయకులు ప్రవేశ పెట్టిన సేల్సు టాక్సు సవరణ బిల్లు, తరువాత యిచ్చి, సవరణతోసహా హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. బిల్లును ప్రవేశపెట్టుతూ మొట్ట మొదటిలోనే ముఖ్యమంత్రిగారు హైకోర్టు డెసిషను వల్ల యీ అమెండుమెంటు బిల్లు తేవలసివచ్చిందని చెప్పారు. అప్పుడు అందరికి ప్రతిపక్షాలకు, ప్రభుత్వ పక్షమైన మాకు కూడ ఒక భయం కలిగింది. చెరకు ఉత్పత్తి చేసే రైతు మీద యీ పన్ను పడుతుందా అని అట్లా పడకుండా చేయాలని అన్ని పక్షాల కోరాయి ప్రభుత్వపక్షం కూడ కోరింది. ఎకరం, పదెకరాల చెరకు పండించుకొని బెల్లం చేసుకొనేవారిమీద యీ సేల్సు టాక్సు పడడానికి వీలులేదని అందరం కూడ ముక్తకంఠముతో చెప్పాము. దానికి అనుగుణంగా మన ముఖ్య మంత్రిగారు కొన్ని సవరణలు కూడ ఇప్పుడు ప్రభుత్వపక్షాన ప్రవేశపెట్టారు. అయితే ప్రతిపక్ష నాయకులైన నాగిరెడ్డిగారు రోడ్డు రోలర్ ప్రభుత్వం క్రింద, బ్రూట్ మెజారిటీతో చేసుకునే చట్టం క్రింద దీనిని అభివర్ణించడం అంటే చాల హాస్యాస్పదం. బ్రూట్ మెజారిటీతో కనుక మేము చేసుకోదలచు కున్నట్లయితే ఇది మొన్ననే అయిపోయేది, లేక పోతే యీ వేళ అయిపోయేది ఎప్పుడు మేము తలచుకుంటే అప్పుడే అయిపోయేది. బ్రూటి మెజారిటీతో

చేసుకోవాలనే ఉద్దేశం మాకుగాని, మా నాయకులకు గాని లేదని శ్రీ నాగిరెడ్డి గారికి మనవి చేస్తున్నాను. అందుచేతనే, యీనాడు కాకుండా మార్చి 12 వ తేదిని దీనిని తిరిగి చర్చించుకోవడంకోసం సభానాయకులు అంగీకరించారు.

శ్రీ టి. నాగిరెడ్డి :—ప్రభుత్వం కాదు, సభా నాయకులు అంగీకరించారు కాబట్టి మాకు హక్కు దక్కింది కాని ప్రభుత్వం వారి పుణ్యం అని కాదు.

శ్రీ ఎం. వెంకటనారాయణ :—వారు మాట్లాడేటప్పుడు మేము మాట్లాడము. మేము మాట్లాడేటప్పుడు మాత్రం వారు మాట్లాడుతారు—మేము జూనియర్సుము... . ప్రభుత్వం—మంత్రులు, ఉన్నతాధికారులు వున్నారు కాబట్టి యీ సేల్సు టాక్సు చట్టం గురించి చెబుతాను. ఈ చట్టానికి వక్ర భాష్యాలు కొంతమంది ఆఫీసరులు చెబుతున్నారు. ఇందులో హరాస్‌మెంటు ఎక్కువగా వున్నదని చెప్పడానికి సందేహం లేదు. మా ఏలూరులో ఒకసారి జరిగిన సంఘటన చెబితే ఆశ్చర్యం కాదు. అమాంతంగా పదిమంది ఆఫీసర్లు దుకాణం మీదకు వెళ్లి 'నీ పుస్తకాలు తీయి' అని చెప్పడంతోనే ఆ షావుకారు వారందరిని చూచి అలాగే కూలబడి వెంటనే ప్రాణాలు విడిచి పెట్టాడు. ఇది జరిగిన సంఘటన, అతిశయోక్తి లేదు. అధికారులు అన్యాయంగా వక్రభాష్యాలు చెప్పకుండా చూడాలి, Law అనేది పిలువబట్టి అధికారులు చేతులలో రబ్బరు సాగినట్లు సాగుతోంది అని చెప్పడంలో సందేహంలేదు. ఏదైనా ప్రజాశ్రేయస్సు దృష్ట్యా చూడాలి కాని ఎవరికి వారు తమకు అనుగుణంగా చూసుకుంటె ప్రయోజనం లేదు. ప్రజాశ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం అపహాస్యం పాలుగాకుండా implementation సరిగా చేయాలని ప్రభుత్వానికి అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాను, ఇది దివాళా బడ్జెటు, గుర్రాన్ని వెనుకకు కట్టి బండిని ముందు పెట్టినట్లున్నది అని నాగిరెడ్డిగారు చెబుతూంటే నిజమే అనుకున్నాను. నిన్న గాక మొన్ననే వచ్చిన వారి కేరళ ప్రభుత్వ బడ్జెటులో 18 కోట్లు తరుగు ఉన్నది, మాకు ఇచ్చేసలహాలు తమ ప్రభుత్వానికి ఎందుకు ఇవ్వరో? తమ అమోఘమైన సలహాలు వారి నాయకుడు నంబూద్రిపాద్ గారికి ఎందుకు ఇవ్వరో? ఇక్కడ ప్రజలమీద టాక్సు వేస్తున్నారని ఒలకపోసే ప్రేమ అంతా ఏమైనది? పన్నులు ప్రజల మీద వేయక చెట్ల మీద పుట్ల మీద వేస్తారా? ఎవరు వేసినా ప్రజల మీదనే వేయాలి, అభివృద్ధి చెందినా ప్రజలే అభివృద్ధి చెందాలి, ధరలు అధికం అయిపోయాయని గోలపెడుతుంటారు, కొంత వరకు నిజమేకావచ్చును. దానితోపాటు పెరిగే ఆదాయం కూడా చూడాలి కదా. ఆ విధంగా ఆదాయాలు పెరగని యెడల ప్రజలలో ఈ పాటికి విప్లవమే వచ్చేది అని చెప్పడంలో సందేహంలేదు. మా పట్నంలో వారి పార్టీ వారు మొన్న ఆకలి యాత్ర జరిపితే వెనకాల 150 మంది కంటే రాలేదు. ఇదివరలో 12 అణాలు వచ్చే కూలీ పని వానికి నేడు రు 5 లు వస్తున్నదంటే మేము సగర్వంగా చెప్పుకుంటున్నాము, మేము సిగ్గు పడడం లేదు, 1947 కు పూర్వం 12 అణాలు మాత్రమే వచ్చే వడ్రంగి పనివానికి నేడు రు 5 లు వస్తున్నాయి. కాంగ్రెసు వల్ల జరిగిన అభివృద్ధి అందరకు తెలిసినదే. ప్రతిపక్షం

లోని వారికి కూడా తెలిసినదే. ఎక్కడైనా నిద్రపోయిన వానిని లేప వచ్చును కాని దొంగ నిద్రపోయే వానిని లేపలేము, తెలియని వానికి చెప్పవచ్చును. తెలిసిన వారికి చెప్పలేరు. యథార్థ పరిస్థితిని వారు అంగీకరించాలి తప్ప ఏదో మసి పూసి మారేడుకాయి చేసి ప్రభుత్వానికి అప్రతిష్ట తేవాలంటే సాధ్యం కాదని హెచ్చరిక చేస్తున్నాను ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వడం లేదని మొసలి కన్నీరు కారుస్తున్నారు, కేరళలో చేస్తున్న వ్యవహారం ఏమిటి? న్యాయంగా ఆలోచించి ఈ చట్టాన్ని పాస్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. వెంకటేశ్వరరావు :—అధ్యక్షా, సేల్సుటాక్సు అనేది మొదట ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ప్రారంభమైనది. రాజగోపాలాచారిగారు ప్రొహిబిషన్ తీసుకు వచ్చినపుడే దీనిని ప్రారంభించారు. వారు ఇటీవల ఒక స్టేటుమెంటు ఇచ్చారు. అపుడు కేంద్ర ప్రభుత్వం బ్రిటిషువారి చేతులలో ఉన్నదనియు ప్రొహిబిషన్‌కు గాను డబ్బు ఇవ్వనందువల్ల ఈ tax వేయవలసి వచ్చిందనియు ఈ మధ్య స్టేటుమెంటు ఇచ్చారు. ఇపుడు ప్రొహిబిషను relax చేసి తీపికల్లు అంగళ్లు వేలం వేసి అధికంగా డబ్బు ప్రభుత్వంవారు తెచ్చుకుంటున్నారు. అయినప్పటికి tax తక్కువ కాలేదు. వెలలు ఎక్కువైనవి; వరుమానం ఎక్కువైనది, ఇతర వస్తువులను ఈ చట్టం క్రిందకు తీసుకురావడం మనం గుర్తించవలసి ఉన్నది. 1959 నుంచి ఇప్పటి వరకు చేనేత బట్టపై tax అనేది లేకుండా లైసెన్సు పద్ధతిపై ఉన్న విషయం అధ్యక్షులవారు గుర్తించవలసి ఉన్నది. 1958 సంవత్సరంలో ఒక తూరి మాత్రం tax వేసారు మిల్లు బట్టకు power looms పోటీకి తాళజాలసుని చేనేత పారిశ్రామికులు అలజడి చేసిన తరువాత ఆ tax తీసివేసిన విషయం తమరు తెలుసుకోవలసి ఉన్నది. కేంద్ర ప్రభుత్వం చేనేత పరిశ్రమాభివృద్ధికి పాటుపడుచున్న విషయం తమకు తెలుసు. రాష్ట్ర ప్రభుత్వంకూడా ఈ పారిశ్రామికులకు చాలా తోడ్పడుతున్న విషయం తెలిసినదే. ఒక చేత ఇచ్చి మరొక చేత లాక్కోవడం న్యాయం కాదు. పట్టు చీరెలుపైన పట్టు గుడ్డలపైన టాక్సు వేయడం విపరీతమైన విషయం. మద్రాసు, మైసూరులలో లేని పట్టుగుడ్డలపై టాక్సు వేయడం విపరీతంగా ఉన్నది. కేంద్ర ప్రభుత్వంవారు కాంచీపురంలో service centre ను ఏర్పాటు చేసి పట్టు అభివృద్ధికి ఎన్నో అవకాశాలు కల్పిస్తున్నారు. కాంచీపురంలో పట్టు పనివారు చేనేత వారు అభివృద్ధి చెందుట గుర్తించవలసి ఉన్నది. మన ప్రభుత్వం పట్టు, చేనేత పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడకపోగా వాటిపై tax వేయడమనేది విపరీతమైన పరిస్థితి అని చింతిల్లుచున్నాను. ఇటువంటి సందర్భంలో ఈ tax అమలు చేయకుండా తొలగించవలెనని పదేపదే చెబుతూ విరమిస్తున్నాను.

శ్రీ కె. ప్రభాకరరావు (అమలాపురం) :— అధ్యక్షా, ప్రస్తుతం చర్చిస్తున్న సేలుటాక్సు సవరణ బిల్లు వల్ల మధ్యతరగతి ప్రజానీకంపై తీరని భారం పడుతుంది. వారిది limited income; limited resources. వారి monthly budgets అనుకోకుండా upset అవుతాయి. ఒక L. D. C. ఈ నెలలో తాను వేసుకున్న బడ్జెటుకు వచ్చే నెలలో వేసుకునే బడ్జెటుకు ఎక్కడ సంబంధం లేదు.

Day by day మార్కెట్ prices astronomical figures మాదిరి ఆకాశాన్ని అంటుకున్నాయి. వారి బడ్జెటు upset కావడం వల్ల అగమ్యగోచరంగా ఉంటున్నది టాక్సు వేసేటప్పుడు airconditioned room లో కూర్చుని ఆలోచించడం కాకుండా మధ్యతరగతి కుటుంబీకుల ఇండ్లకు వెళ్లి వారి income ఎంత, వారి అవసరాలను ఏవిధంగా meet అవుతున్నారు, వారి కష్ట నిష్ఠురాలు ఏమిటి అడిగి తెలుసుకుని వేస్తే బాగుంటుంది. ఇంట్లో కూర్చుని burden కాదని అనుకున్నంత మాత్రం చేత న్యాయం చేకూరదని మనవిచేస్తున్నాను. సేల్సుటాక్సును enhance చేయడంకంటె loopholes ను plug చేసి రావలసిన ఆదాయం రాబట్టడం మంచిది, Entertainment Tax విషయంలో సినీమా హాల్సులో ఎంత fraud జరుగుతున్నది చెప్పతరం కాదు. ఒక చోటు కాదు— wherever you go —in collusion with the Commercial Tax department, ఇటువంటి loopholes plug చేసి income పోకుండా చూచుకోవాలి.

తరువాత టైర్సు మీద టాక్సు వేశాము అన్నారు. ఎవరిమీద వేసినా ఇప్పుడు బస్సు ఓనర్సు మీద మొన్న టాక్సు వేయడం జరిగింది. వారికి ఇప్పటికే మెయింటెనెన్సు కాస్టు ఎక్కువ అవుతోంది. అగ్రికల్చరుకు కావలసిన వాటి కాస్టాఫ్ ప్రొడక్షను డే టు డే హెచ్చు అవుతోంది. టైర్సు మీద వేయడంవల్ల వారికి భారం అవుతుంది. మిడిలుక్లాసు వారికి భారం అవుతుంది. సైకిలు టైర్సు, రిక్షా టైర్సు వీటి మీద ఎలిమినేటు చేయకపోతే టూ మచ్ హార్డుషిప్పు అవుతుంది. కోలు మీద పన్ను అన్నారు, బాంబూస్ మీద అన్నారు. ఇవన్నీ మిడిలుక్లాసువారు, పూరు పీపులు ఉపయోగించేవి. వారి మీద వేయడం టూ మచ్ అనుకుంటున్నాను. జాగరీ ప్రొడ్యూసర్సులో రైతు బెల్లాన్ని తయారు చేసి అమ్మితే అటువంటి రైతు మీద భారం వేయడం అన్యాయం. ముఖ్యమంత్రిగారు కేవలం ప్రొడ్యూసు చేసే రైతుకి పన్ను వేయము అన్నారు. ఆ విధముగా అయితే చాలా సంతోషము. అట్లా కాకుండా రైతు మీద టాక్సు పడితే అన్యాయం. ఆఖరుసారిగా చెబుతున్నది యేమిటంటే చిన్న చిన్న టాక్సులు వేసి అనవసరంగా మధ్యతరగతి ప్రజానీకాన్ని హింసించేదానికంటె యీ దరిద్రగొట్టు ప్రొహిబిషనును తీసిపారేసి యిప్పటికైనా యీ ఆంధ్ర రాష్ట్రాన్ని రక్షించాలని మనవిచేస్తూ యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు చెబుతూ ముగిస్తున్నాను.

శ్రీ ఆర్. రామసుబ్బారెడ్డి :— అధ్యక్షా! రాష్ట్ర ఆర్థిక చిక్కుల దృష్ట్యా యీ పన్ను వేయడం అవసరం. అందులో కూడా యీ పన్నులు యెవరిపైన పడాలనే సమస్యపైన యెక్కువ చర్చ జరగాలి గాని అదనపు పన్ను కావాలా వద్దా అనే సమస్య ప్రతిపక్ష సభ్యులుగాని ప్రభుత్వపక్ష సభ్యులుగాని లేవనెత్తించడం న్యాయంకాదు. ఇప్పుడున్న యిబ్బందులు, రాష్ట్ర ప్రభుత్వం అనుభవిస్తున్న చిక్కులు ప్రతిదినం యీ సభలో అయితేనేం, యితరత్రా అయితేనేం చర్చలలో ఉపాధ్యాయులకు జీతాలు లేవు, ఉద్యోగస్తులకు భత్యాలు లేవు. టి.యే. బిల్లులు చెల్లించడం లేదు అని రకరకాల యిబ్బందులను అనుభవిస్తున్నారు. అటు

వంటి పరిస్థితులలో రాష్ట్ర ఆదాయమును పెంచుకోవడం అవసరం. అట్టి ప్రత్యేకమైన ఉద్దేశముతో హైకోర్టు తీర్పులవల్లను, యితర చిక్కులవల్లను మనకు ఉన్న యిబ్బందులను తొలగించుకొనడానికిగాను యీ బిల్లును ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టడం జరిగింది. ఆ ఉద్దేశ్యము హర్షించతగినదే అని మనవిచేస్తున్నాను. ఇప్పుడు ప్రవేశపెట్టిన అమెండింగు బిల్లులో పదజాలం గురించి కొంత తర్జన భర్జన జరిగింది. ముఖ్యంగా బెల్లం ఉత్పత్తిదారులపైన పన్ను వేయడం వలన వినియోగదారులకు, ఉత్పత్తిదారులకు యెక్కువ యిబ్బంది కలుగుతుందని అందరుసభ్యులు యిక్కడ మనవిచేయడం జరిగింది. అట్టి యిబ్బందిని తొలగించడానికి ముఖ్యమంత్రిగారు అంగీకరించడం, దాని ననుసరించి కొన్ని మార్పులు యీ గోజున ప్రతిపాదించడం జరిగింది. నాకు ముందు మాట్లాడిన మిత్రులు వ్యవసాయదారులకు యిబ్బందులు కలుగజేసినారు. బెల్లం వినియోగదారులకు యెక్కువ చేశారనే విమర్శ చేసినారు అది సరియైనది కాదని మనవిచేస్తున్నాను. యెందుకంటే యింతకుముందు రాష్ట్రంలో జరిగే బెల్లం విక్రయాలపై 3% పన్ను విధించడం, రాష్ట్రేతర ప్రాంతాలలో బెల్లం విక్రయాలపైన సెంట్రలు ఎక్సయిజు టాక్సు 3% విధించడం జరిగింది. ఇక్కడ కూడా అదే జరిగింది. రాష్ట్రంలో జరిగే విక్రయాలకు తొలగించి కొనుగోలుపై వేయడం జరిగింది. రాష్ట్రంలో జరిగే విక్రయాలకు పన్ను తొలగించడం ద్వారా రైతుకు సౌకర్యం జరిగింది. అందువల్ల యీ దినం చేసిన మార్పులవల్ల యింతవరకు బెల్లం వినియోగదారుల పైన విధించే పన్ను యెక్కువ కాకుండా పోవడమే కాకుండా రాష్ట్రేతర ప్రాంతాల బెల్లంపైన మన బెల్లం వ్యాపారంపైన పన్ను అభివృద్ధి చేసుకొనడం జరిగింది. ప్రజలపైన పన్ను పెంచడం న్యాయమా? ప్రజలందరూ ఒకటికాదు. భాగ్యవంతులు ఉన్నారు, బీదవారు ఉన్నారు. యెక్కువ భాగ్యవంతుల మీద వేయడం ధర్మం. ఈ అమెండింగు బిల్లులో కొన్ని వస్తువులు మామూలు ప్రజలు వినియోగించే వస్తువులపైన కూడా పన్ను వేశారు. అందులో ప్రత్యేకంగా నూనెపైన, గ్రౌండ్‌నట్ కేకు పైన పన్ను విధించడం జరిగింది. వేరుశనగ నూనె యెక్కువ యితర రాష్ట్రాలకు అందుబాటులో ఉన్న రాయలసీమ జిల్లాలలో ఉత్పత్తి జరుగుతుంది. మన రాష్ట్రములో నూనె యితర రాష్ట్రాలలో జిల్లాలలోకంటే యెక్కువ ఉండడంవల్ల మన రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే నూనెగాని వేరుశనగ చక్కతో యితర ప్రాంతాలలో వ్యాపారం జరిగే ప్రమాదం ఉంది. వ్యాపారస్థులు దెబ్బతింటారు. మన ప్రభుత్వానికి పన్ను యెగవేసి వేరుశనగ తీసుకొనిపోయి యితర కార్డర్సులో ఆ ప్రభుత్వానికి ఆదాయం కలుగజేసే అవకాశం ఉంది. నూనెపైన వినియోగదారులపైన భారం పడకుండా దానిని గురించి ముఖ్యమంత్రిగారు పరిశీలించి దానిని అవసరమైతే మార్పు చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. రామరావు (విజయనగరం) :— అధ్యక్షా, సాధారణంగా ప్రభుత్వంయొక్క సులక్షణం యేమిటంటే తక్కువ పన్నులు వేయడం, తక్కువ చట్టాలతో పరిపాలన చేయడం. కాని ఆంధ్రప్రదేశ్ యేమిటంటే ప్రతి సంవత్సరం గాని మధ్య మధ్యగాని కొత్త కొత్త పన్నులు వేయడం దీనిని బట్టి చూస్తే

ప్రభుత్వం తాలూకు పరిపాలనా విధానం ప్రజలకు అర్థమవుతుంది. ఇప్పుడు ప్రవేశపెట్టిన యీ పన్ను నిజంగా చూస్తే రైతులకు యే విధమైన నష్టం లేదని గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు కాని పది వేల రూపాయలు టర్నోవరు లిమిటు తీసివేసిన తరువాత పండించిన పంట బజారుకు అమ్మకానికి తీసుకు వచ్చినప్పుడు వర్తకుని క్రింద పరిగణించబడతాడు. వసూలుచేయబడదని ఓరలుగా చెప్పినప్పటికి ఆచరణలో చాలా ప్రతిబంధకం అవుతుంది. వారు చెప్పిన రెండవ విషయం యేమిటంటే కట్ పీసెస్ వగైరా గురించి పెట్టారు. వాగిరెడ్డిగారు చెప్పారు. యెక్కడయితే పొరపాటు జరిగిందో దానిని క్రమబద్ధకంగా పెట్టడానికి చాలా అవకాశాలు ఉన్నాయి. టాక్సు కావలసి వచ్చినప్పుడు డ్యూటీ పెంచవచ్చు. 1 % ఉన్నది ఒకటిన్నర పర్సెంటు చేయవచ్చు. కట్ పీస్ వ్యాపారం చేసే వ్యాపారస్తులు చాలా చిన్న తరగతి చెందినవారు. మాసైడు స్త్రీలు యింటింటికి తిరిగి అమ్ముకొనడానకి అవకాశం ఉంది. కట్ పీసెస్ విషయంలో శ్రీ కోటయ్య గారు చెప్పినట్లు జరుగుతోంది. తెలిసి ఉండి కూడా ప్రభుత్వం దానిని యెందుకు అరికట్టడం లేదు.? ఈ విషయం గురించి చాలామంది యెన్నో విధాలు చెప్పారు. ప్రభుత్వం నిర్లక్ష్యం పెడుతున్నది. దీని వల్ల ప్రజలలో అలజడి రేకెత్తుతున్నది. సేల్సు టాక్సుకు సంబంధించి పై ప్రావిన్సునుంచి మన రాష్ట్రానికి వచ్చేదారిలో చెక్ పోస్ట్సు ఉన్నాయి. వాటి దగ్గర ఆఫీసరు యేమి చేస్తాడంటే యే ప్రావిన్సులోకి సరుకు అమ్ముతున్నాడో రసీదు యివ్వకుండా నేరుగా రసీదు యిచ్చినందువల్ల డబ్బులు టాక్సేషను పడుతున్నది. ఆ విషయం ప్రభుత్వానికి చాలా రకాలుగా తెలియపరచినా దానిగురించి యే విధమైన చర్య తీసుకోలేదు. ఈ విధముగా ఉన్నదానిని అరికట్టకపోతే మన ప్రాంతంలో వచ్చే ఇతర సరకులు కూడ రావడం తగ్గిపోవచ్చు. కొరత యేర్పడవచ్చు. మూడు లక్షల రూపాయల లోపు టర్నోవరుకు 8 % ఆ పైన దాటితే 8½ హెచ్చుగా వసూలు చేయడానికి రూలు వుంది. మూడు లక్షల టర్నోవరు అవుతుందని ఊహించుకుంటే అది దాటితే పనిష్మెంటు ఉంది. ఈ సందర్భంలో సేల్సుటాక్సు డిపార్టుమెంటువారు చేసే అసందర్భాలు ఉన్నాయి. యెవరైతే సేల్సు టాక్సు కడతారో వారిని యిబ్బంది పెడుతున్నారు. ఇంకొకవిధముగా వసూలు చేస్తున్నారు. పల్లెలలో స్త్రీలు వ్యాపారము చేయడము కద్దు. ఈ ఉద్యోగస్థులు పల్లెలకు వెళ్లినప్పుడు వీరిని భయపెట్టి అసందర్భముగా ప్రవర్తించిన సంఘటనలున్నవి. అలాంటివి లేకుండా చూడాలని కోరుతున్నాను.

శ్రీ యన్. రాములు:—అధ్యక్షా, దేశములో యీనాడు ఆర్థిక సంక్షోభము పెరిగిపోతున్నది. ప్రజలలో కొనుగోలుశక్తి తగ్గి పోతున్నది. ఉద్యోగస్థుల జీతభత్యాలను పెంచాలని అంటున్నారు. ప్రజల కొనుగోలుశక్తిని పెంచిన నాడే పరిష్కార మార్గం కలుగుతుంది. కాని పన్నులు అదే పనిగా పెంచుతూవుంటే ఇది ఎక్కడకు దారితీస్తుందో అర్థం కాకుండా వుంది. దుబారా ఖర్చులు తగ్గించి, ప్రభుత్వానికి రావలసిన ఆదాయము ఎగవేత కాకుండా వుండే

చర్యలు తీసుకొనడము వల్ల సాధ్యమవుతుంది. ప్రభుత్వానికి రావలసిన పన్ను రాకుండచేసే విధానాలు కొన్ని అమలు జరపడము వల్ల ఇటువంటి లోటు కన్పిస్తున్నది, అటువంటి రాబడిని సంపాదించి ప్రజల కొనుగోలుశక్తిని పెంచడానికి బదులు పన్నులువేయడమే పని పెట్టుకొని వ్యవహారం చేస్తే ప్రజల కొనుగోలు శక్తి రోజురోజుకు క్షీణించి పోయి, తద్వారా ఆర్థికదుస్థితిని పెంచడమే కాని ప్రజలకు ఎటువంటి సదుపాయాలు కలుగజేసినట్లు కాదు. సాధారణ అమ్మకపు పన్ను చట్టమును ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెడుతూ ఇది చాల చిన్న బిల్లు. అంత పెద్ద నష్టము వుండదు అన్నారు కాని ఎంతరాబడివస్తుందో financial memorandum అందచేయలేదు. పొరుగు రాష్ట్రాలలో కొన్ని సరకుల మీద ఎక్కువ పన్నువుంది మన రాష్ట్రంలో తక్కువ పన్ను వుంది. కాబట్టి మన రాష్ట్రములో తక్కువగా వున్న పన్నును ఆ స్థాయికి తీసుకొని పోవాలనేది ఒక కారణము చెప్పారు. Multi point tax వేసిన పన్ను దృష్ట్యా single Point tax వేసిన పన్ను చాల తక్కువగా వుంది కాబట్టి ఈ tax కూడ ఆ tax స్థాయికి తీసుకొని పోవాలని మరొక కారణము చెప్పారు. మరో కొన్ని పన్నులు multi-point taxes వున్నవి. వాటిని single point taxes గా మార్చాలి. అందుకే సవరణ తీసుకుని వచ్చాము అని కారణాలు చెప్పారు. జాగరి మీద clear గా పన్ను ఎక్కువగా వేస్తున్నట్లు కన్పిస్తున్నది 4th షెడ్యూలు అని చెప్పి, దానిలో యిచ్చిన పన్నులు చూస్తే అన్ని వస్తువుల మీద పన్ను విపరీతముగా పెంచి వున్నట్లు అర్థమవుతుంది. షెడ్యూలులో యిచ్చిన వాటిని చూస్తే 20, 30 సరుకుల మీద పన్ను పెంచినట్లు కన్పిస్తున్నది. కేంద్ర ప్రభుత్వమువారు ఏయే వస్తువుల మీద పన్ను విధించకుండా వున్నారో వాటిని కూడ exemption list నుంచి తొలగించి పన్ను వేస్తున్నారు. Textiles అయితే నేమి sugar మీద అయితే నేమి, టొబాకో అయితే నేమి, fish products అయితే నేమి పన్ను వేయడమువల్ల ఇది చిన్న బిల్లుగా కన్పించినా ఎంతో రాబడి వచ్చేటట్లు కన్పిస్తున్నది. ఉద్యోగస్థులు వర్తకుని దుకాణము తనిఖీ చేసేటప్పుడు ఏదైన తప్పుడు లెక్కలు దొరికితే ఆ తప్పుడు లెక్కల మొత్తానికి చెల్లించవలసిన పన్నుకు 3 రెట్లు, 4 రెట్లు పెనాల్టీవేసి పన్నును వసూలు చేస్తున్నారు ఆ తప్పుడు లెక్కలకు పెనాల్టీవేసిన తరువాత ఆ మొత్తమును return లో సంవత్సరం ఆఖరున చూపిస్తే అది correct return కాదు. Incorrect return అందువల్ల best of judgment అని అధికముగా పన్ను వేయాలని చెప్పడము ఒక తప్పుకు రెండు శిక్షలు వేసినట్లు భావించవలసివస్తున్నది అసలు ఈ బిల్లును ఉపసంహరించుకొనడం మంచిది లేకపోతే ప్రజాభిప్రాయానికి అయినా పంపడము అవసరమని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :— అధ్యక్షా, Sales Tax Amendment Bill ద్వారా అన్ని ధర్మాలను కాలదన్ని ఈనాడు ప్రజలపైన అదనపు భారాన్ని వేయడానికి ప్రభుత్వము పూనుకొన్నది. ఇది మాయచారీ బిల్లు అని అనవలసి

వుంటుంది. ధనియాలు మొదలు బంగారము వరకు అన్నిటిపైన పన్ను వేశారు. ప్రజల నుంచి. వర్తకుల నుంచి పన్ను రాబట్టు కోడానికి ఈ బిల్లు ఒక బంధము క్రింద వినియోగించబడింది. ఈ శాసనసభ వచ్చి ఒక సంవత్సరము కాలేదు ఒక దాని తరువాత ఇంకొక పన్ను వేయడానికి ఎందుకు పూను కొంటున్నారో అర్థము కావడం లేదు. నియమాలను, ధర్మాలను కాలతన్ను తోంది ప్రజల అభిప్రాయాలను తెలుసు కోవాలని అడుగుతున్నాము. సెలక్టు కమిటీకి పంపించాలని కోరితే దానిని లెక్క చేయరు. కనీసము Sales Tax Advisory Committee ముందు అయినా పెట్టకుండా ప్రజలపైన రుద్దడానికి సాహసించడాన్ని నియంతృత్వ చర్య అని అనవలసి వుంటుంది. ధనియాలు. వేరుసెనగ, refined oil, పెట్రోలు, బెల్లము అన్ని వస్తువులపైన అదనముగా పన్ను వేయాలని, కొత్తవాటిని చేర్పించాలనే పద్ధతిలో ప్రభుత్వము ఈ బిల్లును తెచ్చి పెట్టారు. ఇది చాల చిన్న బిల్లు అని ముఖ్యమంత్రిగారు అన్నారు. దీనిని మేము వ్యతిరేకిస్తున్నాము వ్యతిరేకించడము మా ధర్మము ప్రభుత్వ పక్షానికి వున్న బలము ఆధారము చేసుకొని ఈ పన్ను ప్రజలపైన వేయడానికి పూనుకొంటున్నది. ప్రభుత్వము చేస్తున్న పన్నులనుబట్టే దేశములో అలజడి వస్తున్నది. ప్రభుత్వము ప్రజల సౌఖ్యాన్ని కోరితే ఈ పన్నుల విధానానికి ఒక holiday ఇవ్వడము మంచిది అని నేను భావిస్తున్నాను. అసలు ఈ బిల్లును ఉపసంహరించుకొనడం మంచిది. లేకపోతే public opinion కి పంపించండి. అదీ ఆలస్యము అనుకొన్నట్లయితే సెలక్టు కమిటీకి అయినా refer చేయాలని కోరుతున్నాను.

Oh friend, refrain from harm
And with folded arm
Bow down to Her who gave you
your life breath
Wash with repentant tears
HER Feet, whose hopes and fears
Lead you to immortality from death.

ఈ పద్యము తాత్పర్యము గుర్తించాలని కోరుతున్నాను. ప్రజల అభిమానం పోగొట్టుకొనక, వారియెడల దయతో వుండాలని కోరుతున్నాను. అది చేయక పోతే వీరి వినాశనానికి కారణమవుతుందని హెచ్చరిస్తున్నాను.

Mr Chairman :—The House stands adjourned till at 8.30 a m. tomorrow.

(The House then adjourned till Half-past Eight of the Clock on Tuesday, the 20th February, 1968.)